



## పార్టీ పటిష్టతపై దృష్టి సారించాలి

-రేవంత్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి
రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టత లేదు
-సిపిఎం మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 04, డిసెంబర్ 2024 16 పేజీలు


# కుట్టు కూలి కోసం.. ఎదురుచూపులు





2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) : ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ శాతం ఉంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వము విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. మధ్యాహ్నం భోజనం, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్, నోటి పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నారు. అందులో భాగంగానే ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం ఈ విద్యా సంవత్సరం కూడా పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పగించారు. మొదటి విడతగా యూనిఫామ్ కు ట్టి నందుకు నిధులు విడుదల చేసి డబ్బులు చెల్లించారు. రెండవ విడత నిధులు మంజూరు చేయకపోవడంతో మహిళలు ఎదురు చూస్తున్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు మాసాలు పూర్తికావస్తున్న నేటికీ యూనిఫామ్ కుట్టిన పైకము చెల్లించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఇంకా 53 లక్షల రూపాయలు బకాయిలు ఉన్నట్లు సమాచారం. యూనిఫామ్ కుట్టిన మహిళలు కుట్టుకూలీ పైకం కోసం ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 950 పాఠశాలల్లో 53,438 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్ చొప్పున 1.06 లక్షల జతల యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వము నిర్ణయించింది. వస్త్రాలను కూడా ప్రభుత్వమే సరఫరా చేయడంతో మహిళ సంఘాల

నెలలు గడుస్తున్నా చెల్లించని డబ్బులు
విద్యార్థికి రెండు జతల చొప్పున యూనిఫామ్ కుట్టిన మహిళలు
రూ.53 లక్షల బకాయి
ప్రభుత్వానికి విన్నవించామంటున్న అధికారులు

# సీసీఐ కేంద్రాలలో.. దళారుల దందా..!

అధికారులు ,మిలర్లు కుమ్మక్కై మాయాజాలం
కోతల పేరుతో ఘరానా మోసం
చింతపల్లి మండల సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో యథేచ్ఛగా దోపిడీ
రైతులను నట్టేట ముంచుతున్నా పట్టించుకోని జిల్లా అధికారులు

**చింతపల్లి, 3 డిసెంబర్, ప్రభాతవార్త:**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో పత్తి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువై దళారుల రాజ్యంగా మారిపోయిందని పత్తి కొనుగోలులో



2 లో..

# డబ్బులు ఇచ్చుకో.. దందా చేసుకో..



2 లో..

-మద్యం వ్యాపారులకు హుకుం జారీ చేస్తున్న ఎక్సైజ్ శాఖ
-రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్‌లో ఆగని కల్తీమద్యం అమ్మకాలు
-చితికిపోతున్న చిన్న కుటుంబాలు
-మద్యం మత్తులో జోగుతున్న పల్లెలు
-మద్యం కల్తీ .. జేబులు లూటీ
-కిరాణా దుకాణాల్లో జోరుగా విక్రయాలు
-కుర్చీ వదలని ఎక్సైజ్ శాఖ

భువనగిరి ప్రభాతవార్త :

# కుట్టు కూలికి ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి..)

సభ్యులు యూనిఫామ్ కుట్టారు. గ్రామీణ అభివృద్ధి, మెప్మా అధికారులు యూనిఫామ్ కుట్టించే బాధ్యతను తీసుకున్నారు. ఆయా పట్టణాలు, మండల కేంద్రాల్లో మహిళ స్వయం సహాయక సంఘాలు సభ్యులు యూనిఫామ్ స్టిచ్చింగ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాలను ఏర్పాటు చేసి మూడు వేల మంది మహిళలతో యూనిఫామ్ స్టిచ్చింగ్ చేయించారు. ముందుగా ఒక జత మే, జూన్ మాసాల్లో విద్యార్థులకు పంపిణీ చేశారు. రెండవ జత ఆగస్టు మాసంలో అందించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కొక్కరికి రెండు జతలు అందించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఒక్కొక్క జత కుట్టినందుకు 50 రూపాయలు ఇవ్వగా ప్రభుత్వము మరో 25 రూపాయలు కలిపి 75 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఐకెపి ఆధ్వర్యంలో ఒక్కొక్క జత యూనిఫామ్ కు 50 రూపాయలు మాత్రమే చెల్లించారు. ప్రభుత్వము చెల్లించాల్సి న 25 రూపాయలు మాత్రమే నేటికీ చెల్లించలేదు. దీంతో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండో విడత అందజేసిన యూనిఫాం కుట్టుకూలీ పూర్తిగా చెల్లించలేదు. ఒక్కొక్క జత కు వంద రూపాయల వరకు చెల్లించాల్సి ఉండటంతో సుమారు 53 లక్షల వరకు ప్రభుత్వము మహిళా సంఘాలకు బకాయి పడ్డట్లు సమాచారం. పెట్టుబడి పెట్టి యూనిఫాం కుట్టించినప్పటికీ నేటికీ డబ్బులు చెల్లించకపోవడం అన్యాయం అంటున్నారు. ప్రభుత్వము సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మహిళలు స్టిచ్చింగ్ చేసేందుకు ముందుకు రావడం లేదు. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా నెలవారీగా అందని పరిస్థితి నెలకొంది.

దీంతో అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాల్సి న పరిస్థితి నెలకొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భోజన పథక బిల్లులు చెల్లించాల్సి ఉంది.

బిల్లుల మంజూరులో జాప్యం చేస్తుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వము నిధులు మంజూరు చేయగా యుద్ధ ప్రాతిపదికపై పనులు చేపట్టారు.

బిల్లులు బకాయి పడడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు.

# డబ్బులు ఇచ్చుకో.. దందా చేసుకో

**భువనగిరి ప్రభాతవార్త :**

డబ్బులు ఇచ్చుకో .. దందా చేసుకో ... ఏ అధికారి వచ్చినా మేమే అన్ని మేమే చూసుకుంటాం .. మద్యం వ్యాపారులకు రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్‌లో పనిచేసే కొంతమంది సిబ్బంది బాహటంగానే కొమ్ముకాస్తున్నారు. దీంతో రామన్నపేట సర్కిల్ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట మండలాల పరిధిలోని పల్లెల్లో మద్యం మత్తులో జోగుతున్నాయి. ఫలితంగా సామాన్య పేద ప్రజానీకం బతుకులు చితికిపోతున్నా నిరోధించాల్సి న ఎక్సైజ్ శాఖ ముందస్తు సమాచారం ఇస్తూ దాడుల పేరుతో వసూళ్ళ దందాకే ఆ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది పాల్పడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కల్తీ మద్యాన్ని నిరోధించాల్సి న ఎక్సైజ్ శాఖ కల్తీ మద్యం మాఫియాకే వంత పాడుతుండడంతో బెల్ట్‌షాపు నిర్వహకుల ఆగడాలు రోజురోజుకు శృతిమించిపోతున్నాయి. ఏ పల్లెల్లోని కిరాణా షాపులో చూసినా మూడు పువ్వులు .. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నా బెల్ట్‌షాపుల దుకాణాలే దర్శనమిస్తున్నాయి. కొంతమంది వైన్‌షాపుల నిర్వహకులు రెండు చేతులా అందని కాడికి దండుకోవాలని బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తూ ఎమ్మార్పీ రేట్లపై మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. చౌటుప్పల్ మండలంలో కల్తీ మద్యం తయారు చేస్తూ రెండ్ హ్యాండెడ్‌గా రాష్ట్ర స్థాయి ఎస్‌వోటీ అధికారులకు పట్టుపడ్డ సంఘటనలుసైతం లేకపోలేదు. అయినా స్థానిక ఎక్సైజ్ శాఖలోని కొంతమంది సిబ్బంది వైన్‌షాపు నిర్వహకులతో బేరాసారాలు కుదుర్చుకుని బెల్ట్‌షాపులకు కొమ్ముకాస్తున్నారని స్థానిక మహిళా సంఘాల నాయకులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఎక్సైజ్ సర్కిల్ పోలీసు స్టేషన్ సమీపంలోనే బెల్ట్‌షాపులు 24 గంటల పాటు నిర్వహిస్తూ తమ వ్యాపారాలను దర్జాగా కొనసాగిస్తుండడం పట్ల ఆ శాఖ పనితీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల పరిధిలో ఏ గ్రామంలో బెల్ట్‌షాపులు నిర్వహించకుండా నిరోధించాలని సాక్షాత్తు అక్కడ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జిల్లా స్థాయిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించినా ఈ ప్రాంతంలో బెల్ట్‌షాపుల దందా రోజురోజుకు పెరుగుతుందే తప్ప ఎమ్మెల్యే ఆదేశాలను గాలికి వదిలేస్తున్నారు. రామన్నపేట మండల పరిధిలో కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు ఖరీదైన మద్యం సీసాల మూతలు తీసి చీప్ లిక్కర్ మద్యాన్ని, నీళ్ళను నింపుతూ మద్యం ప్రియులకు అనుమానాలు రాకుండా తిరిగి మూతలు బిగిస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఒకవైపు కల్తీ మద్యాన్ని, మరోవైపు అక్రమ మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్న వైన్‌షాపు నిర్వహకులపై కొరడా ఝులిపించాల్సి న స్థానిక ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఈ గ్రామాలపై కన్నెత్తి చూడడం లేదు. ఇదిలా ఉండగా మునుగోడు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బెల్ట్‌షాపులను నిరోధించాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినప్పటికి రామన్నపేట సర్కిల్ పరిధిలో పనిచేసే కొంతమంది ఎక్సైజ్ సిబ్బంది ఆదేశాలను తుంగలో తొక్కుతూ బెల్ట్‌షాపులను ప్రోత్సహించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోజురోజుకు పెరిగిపోతున్నా బెల్ట్‌షాపులను నిరోధించి బతుకులను ఛిద్రం చేస్తున్న మద్యం దుకాణాలకు ఏ మేరకు కళ్ళెం వేస్తారో వేచి చూడాల్సిందే.

# దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలి : కలెక్టర్

**నడిగూడెం(సూర్యాపేట) డిసెంబర్ 03 ప్రభాతవార్త:**

దివ్యాంగులు అన్ని రంగాలలో ముందు ఉండి వారి భవిష్యత్తుకు పునాది బాట వేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడిఓసి సమావేశం మందిరం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) పి. రాంబాబు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అందుకు దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలుపుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండి తమ కాళ్ళ మీద తాము జీవించే విధంగా నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకొని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం ఉద్యోగ భర్తీ ప్రక్రియలో భాగంగా చదువుకున్న దివ్యాంగులు గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి ఉద్యోగాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని కలెక్టరేట్ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులకు అనుగు ణంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులకు కలెక్టరేట్ అన్ని బ్లాకులలో మూత్రశాలలు,మరుగు దొడ్లు త్వరలో నిర్మిం చడం జరుగుతుంది అని అన్నారు. గ్రీవెన్స్ డే కి వచ్చే దివ్యాంగులకు సహాయకుల ద్వారా వీల్ చైర్ లో సమావేశ మందిరానికి తీసుకోని రావడం జరుగుతుందని, దివ్యాంగులకు పింఛన్ రూ,,4016 ఇస్తున్నామని, ట్రై సైకిళ్లు, బ్యాటరీ సైకిల్స్ జిల్లాలో కొన్ని మండలాల్లో ఇవ్వడం జరిగిందని అన్నారు.అర్హత గల దివ్యాంగులకు రుణా లు ఇస్తామని, మహిళా దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించుటకు గాను మహిళా సంఘం ఏర్పాటు చేసుకుంటే డి ఆర్ డి ఏ ద్వారా లోన్లు ఇప్పిం చడం జరుగుతుందని అన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం నకువచ్చు దివ్యాంగులకు సంబంధిత అధికారి అందుబాటులో ఉండాలని, వారి నుండి దరఖాస్తు స్వీకరించి అట్టి అర్జీలను పరిష్కరించాలని, ప్రతి నెల పరిష్కరించిన, పరిష్కరించని దరఖాస్తుల ప్రోగ్రెస్ రిపోర్ట్ సమర్పించాలని ఉన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 9 న నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేయడం జరిగింది. తదుపరి జిల్లాలో 2024 దీఛిది లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన తుపాకుల సం ధ్య, ఎస్‌ఏ సోషల్ కుసుమ వారి గూడెం, కొలిచెల ఉమ, ఎస్ జి, అనం తగిరి, హుస్సేనాబాద్ శ్రీనివాస చారి, ఎస్ జి టి, ఎండ్లపల్లి, జె.బిక్షం నాయక్, తెలుగు పండిట్, కోడూర్, జాటంగి సౌన్నయ్య, ఎస్ జి టి, శిల్పకుంట్ల, మట్టపల్లి సైదులు, ఎస్ జి టి, ఏపూర్, అల్లి సైదులు, ఎస్ జి టి, మున్యా నాయక్ తండ వారికి కలెక్టర్ బహుమతులు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు, జిల్లా దివ్యాంగుల, స్త్రీ శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి నరసింహారావు, డిటి డిఓ శంకర్, డి సి హెచ్ ఎస్ డా,, వెంకటేశ్వర్లు, మెప్మా పి డి వై. రేణుక పాల్గొన్నారు.

# సిసిఐ కేంద్రాలలో పత్తి దళారుల దందా...

మిల్లర్లు,అధికారులు కుమ్మక్కై చేస్తున్న మాయాజాలానికి మండల రైతులు మండల రైతులు క్వింటాళ్ల కొద్ది పత్తి నష్టపోవాల్సి న పరిస్థితి ఏర్పడిందని ,తెల్లబంగారం పండించే అన్నదాతలు ఆవేధన చెందుతున్నారు. చింతపల్లి మండల పరిధిలో నవంబర్ 5వ తారీఖున 4 సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది.ఇవే కాకుండా మాల్ మార్కెట్ కమిటీ పరిధిలో, మర్రిగూడ మండలంలో మరో 2 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి.అయితే .ఇప్పటివరకు సుమారు 542 మంది రైతుల వద్ద నుండి సుమారు 2లక్షల 50 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు అధికారులే చెబుతున్నారు.ఈ ఖరీఫ్ మండల వ్యాప్తంగా పత్తి సాగు విస్తీర్ణం పెరిగి దాదాపు లక్ష ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.ఇక్కడ పెద్ద మొత్తంలో పత్తి పండటంతో పత్తి కొనుగోళ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ (భారత పత్తి కార్పోరేషన్) కేంద్రాల్లో అవకతవకలకు తెరలేపారని,దళారులు ,అధికారుల మోసాలు రైతులపాలిటశాపంగా మారాయని వాపోతున్నారు. పత్తికి కనీస మద్దతు ధర క్వింటా రూ.7512 నుంచి రూ.7124 ఉండగా, కేంద్రాల్లో మద్దతు ధర లభించడంలేదని . సిసిఐ అధికారులు,జిన్నింగ్ మిల్లు యజమానులు కుమ్మక్కై తేమ,నాణ్యత వంటి కొర్రీలతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.కేంద్రాలవద్దకు రైతులు తెచ్చిన పత్తిని మిల్లు యజమానులు,మద్యవర్తులు ఆలస్యం చేస్తూ



తాము అధికారితో మాట్లాడుతామంటూ రైతులను మభ్యపెడుతూ రైతు వాహనాలతో అక్కడే నిరీక్షించేలా చేస్తున్నారని, మరుసటి రోజువచ్చి కటింగ్,కమీషన్ అంటూ ఒత్తిడి చేస్తున్నారని,దీంతో రైతులకు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించే దుస్థితి రైతులకు నెలకొందని అంటున్నారు.

### నిబంధనల పేరుతో మోసాలు ఇలా..

వింజమూరు గ్రామానికి చెందిన రైతు తన ట్రాక్టర్లో పత్తిని తీసుకొని నాలుగురోజుల క్రితం ఓ సిసిఐ కేంద్రానికి వెళ్లారు.మొదటిరోజు నాణ్యత లేదని తిరస్కరించారు. ఆ రైతు మిల్లు యజమానిని సంప్రదించి మాట్లాడగా,1.5 క్వింటాళ్ల పత్తి కోతకు ఒప్పందం చేసుకున్నాడు. మరుసటిరోజు ఆమోదం ప్రకారం వాహనాన్ని తూకం చేయగా, అన్‌లోడ్‌తో వాహనాన్ని తూకం చేసే సమయంలో 1.5 క్వింటాళ్ల బరువుకు సమానంగా ముగ్గురు వ్యక్తులను వాహనంలో ఎక్కించి తూకం వేయించినట్లు బాధిత రైతు వాపోయాడు.మరో రైతు నుంచి క్వింటా పత్తి కోత విధించారు.ఇలా కోత విదించిన పత్తికి వచ్చే డబ్బులను అధికారులు, యజమానులు పంచుకుంటున్నారు.ఉన్నతాధికారులు స్పందించి అవకతవకలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

### కొనుగోలు కేంద్రాలలో కోతలు విధిస్తున్నారు: కడారి శ్రీకాంత్,చింతపల్లి రైతు



మండలంలోని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, మిల్లు యాజమాన్యం కుమ్మక్కై రైతులవద్ద కోత విధిస్తున్నారు. తేమశాతం ఎక్కువగా ఉండి కొనుగోలు చేయడం కుదరదని తేల్చి చెబుతుండటంతో అక్కడే ఉన్న మిల్లు యాజమాన్యం రైతులతో సెటిల్మెంట్‌కు వచ్చి క్వింటాళ్లకొద్ది పత్తిని కోత విధించి కొనుగోలు చేస్తున్నారు. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.

### దళారులు పత్తి కొనుగోలు చేస్తున్నారు: గుమ్మడవెల్లి భానుచందర్ ,యువ రైతు



కొనుగోలు కేంద్రాలలో అధికారులు, మిల్లు యాజమాన్యం కుమ్మక్కై రైతులనుండి పత్తిని కొనుగోలు చేయకుండా తేమశాతం పేరుతో కోత విధిస్తున్నారు. దళారులు పత్తిని డిసిఎం,లారీ వాహనాల ద్వారా కొనుగోలు చేసినా అధికారులు స్పందించడంలేదు.

### మిల్లు యాజమాన్యం నిబంధనలు పాటించడంలేదు: గంట జగదీష్ చింతపల్లి రైతు



మండలంలోని సిసిఐ కేంద్రాలపై జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా దళారులు రాజ్యమేలతున్నారు. రైతులనుండి వచ్చిన పత్తిని కాకుండా డిసిఎం,లారీల నుండి వచ్చిన పత్తిని కొనుగోలు చేస్తూ రైతులను రోజుల తరబడి నిరీక్షంపచేస్తున్నారు.పలుమార్లు రోడ్లపై రాస్తారోకోలు చేసినా సిసిఐ అధికారులు స్పందించకపోవడం శోచనీయం.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సిసిఐ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి.

# ఎక్సైజ్ విస్తృత దాడులు

**– 5 కేసుల నమోదు**

**– ఒక ఆటో, 6 ద్విచ క్ర వాహనాలు స్వాధీనం**

**– 450 కిలోల బెల్లం, 350 కిలోల పటిక,**

**36 లీటర్ల సారా స్వాధీనం**

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త** హుజూర్ నగర్ నియోజకవర్గంలోని పలు తండాల్లో, గ్రామాల్లో హుజూర్‌నగర్ ఎక్సై జ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి 5 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజులుగా ఎక్సైజ్ సిబ్బంది నియోజకవర్గంలో ప్రత్యేక నిఘా, దాడులు చేసి చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన పి.నర్సింహ, నాగరాజు, సుజాతలు ఆటో ద్వారా 450 కిలోల బెల్లం ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ నుండి తరలిస్తుండగా దొండపాడు వద్ద పట్టుకొని ముగ్గురిని అరెస్ట్ చేయడంతోపాటు బెల్లం అమ్మిన నందిగామ వ్యాపారి రామకృష్ణను సైతం అరెస్ట్ చేసి బెల్లంను సీజ్ చేయడంజరిగిందనా న్నరు. అలాగే కొత్తతండాకు చెందిన భూక్య పీకా, చంటి, తేజ, వినోద్, బాణోతు లచ్చీరాంలు మూడు ద్విచక్ర వాహనాలపై 350 కిలోల పటిక, 15 లీటర్ల సారా సరఫరా చేస్తుండగా పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే తండాకు చెందిన బాణోతు రవీందర్ 8 లీటర్ల నాటుసారా ద్విచ క్ర వాహనంపై తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. కొత్తతండాకే చెందిన మాలోతు శ్రీను 7 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా పట్టుకునే సమయంలో పారిపోగా అతని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. చింతలపాలెం మండలంకు చెందిన ఒక గుర్తు తెలియని వ్యక్తి





6 లీటర్ల సారా తరలిస్తుండగాపట్టుకొనే సందర్భంలో పారిపోగా అతని వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు జగన్ మోహన్‌రెడ్డి, దివ్య, వెన్నెల, సిబ్బంది రుక్మారెడ్డి,నాగయ్య, జయరాజు, నాగమణి, నాగరాజు, రవికుమార్, బాలు, నవీన్, మొయిన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.




## విద్యుత్ ఘాతంతో గృహిణి మృతి

*కోదాడ ,డిసెంబర్ 3, ప్రభాతవార్త:*

విద్యుత్ ఘాతంతో గృహిణి మృతి చెందిన సంఘటన మున్సిపల్ పరిధిలోని హోమర్ బండలో మంగళవారం చోటుచేసుకుంది రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నస్రీన్ నీటిని వేడి చేసేందుకు వాటర్ హీటర్ను ఉపయోగిస్తున్న క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బహిర్భూమికి వెళ్లి క్రిందపడి వ్యక్తి మృతి

*చివ్వేంల డిసెంబర్ 03 ప్రభాతవార్త:*

బహిర్భూమి కి వెళ్లి క్రిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామ శివారులోని శ్రీ స్వామి నారాయణ పాఠశాల పక్కన ఉన్న ఎస్సార్ ఎస్పీ కాల్వ వద్దకు తేదీ 02.12.20240 గురువారం రాత్రి లింగయ్య, వయస్సు.45,..,వృత్తి ట్యాంకర్ డ్రైవర్, నివాసం. నల్లగొండ అతను తన తోటి ట్యాంకర్ డ్రైవర్లతో కలసి ఖసింపేట్ రోడ్ వద్దయున్న పెట్రోల్ బంకు లో తమ వాహనాలు పెట్టి భోజనాలు చేసి ఎవరి వాహనములో వారు నిద్ర పోయినారు.సదరు గోపాల్ రాత్రి సమయములో గాని తెల్లవారుజామున గాని బహిర్భూమి కి స్వామి నారాయణ స్కూల్ కాలువ వైపు వెళ్లి అక్కడే కింద పడి చనిపోయి ఉన్నడు అని.తదుపరి తోటి డ్రైవర్లు చూసి కుటుంబ సభ్యులకు తెలియ పరచడంతో అతని కుటుంబ సభ్యులు వచ్చి చూసి .కొడుకు సంతోష్ ఫిర్యాదు చేయడంతో వి.మహేశ్వర్ ఊ। కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వం విద్యకు పెద్దపీట: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 3:*

ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా క్యాంపు కార్యాలయంలో సాగర్ నియోజకవర్గంలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో ఉంటున్న 7300 మంది విద్యార్థులకు 50 లక్షల రూపాయల ఖర్చు చేసిన దుప్పట్ల కంపెనీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సంకల్పంతో ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఒకటో తేదీ నాడే జీతాలు అందిస్తుందని వారు దీర్ఘకాలికంగా ఇబ్బందులు పడుతున్న ప్రమోషన్ల బదిలీలను చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల మిస్ చార్జీలను 40 పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడం కోసం ఇప్పటికే తన సొంత ఖర్చుతో 15 లక్షల రూపాయలు విలువ చేసే డిస్క్ బెంచీలను తయారు చేయించానని త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వేదికపై ఉన్న నాయకులు కూడా ఇదే స్ఫూర్తితో మౌలిక వసతులు కల్పనకు ముందుకు రావాలని కోరారు. దివ్యాంగుల కోసం పది లక్షల రూపాయలతో తాను సొంతంగా మండలానికి ముగ్గురు చొప్పున బ్యాటరీ, సోలార్ తో నడిచే ట్రై సైకిల్లను అందజేయనున్నట్లు తెలిపారు. సాగర్ లోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు రోడ్డు దాటడంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాను ఎంపీ రఘువీర్ లు ఇద్దరం కలిసి 50 లక్షల రూపాయలతో ఫ్లైఓవర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ఎవరైనా సరే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందిస్తానన్నారు. అదేవిధంగా బోయగూడం, రాజవరం, చేపూరు గ్రామాలలో నిరుపేదలకు భూమి



కేటాయించి పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతకుముందు శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒక నిమిషం మౌనం పాటించారు. దివ్యాంగుల దినోత్సవం పురస్క రించుకొని వారికి భరోసా కల్పిస్తూ వారితో ఫోటో దిగి ఉత్సాహపరిచారు. విద్యార్థులు థాంక్యూ జైవీర్ సార్ అని ఆకారంలో తెల్లని యూనిఫామ్ తో కూర్చోవడం ఆకర్షణీయంగా నిలిచింది. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ ఎడవల్లి అనుపమ నరేంద్రరెడ్డి, మార్కెట్ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, నందికొండ రామేశ్వరీ, గాలి రవికుమార్, మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, పబ్బు యాదగిరి, కృష్ణానాయక్, సర్వయ్య, చింతల చంద్రారెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, ప్రసాద్ నాయక్, ఆంజనేయులు, చంద్రశేఖర్, పిడి రాజకుమార్, మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఉన్నం చిన్న వీరయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, శివ మారయ్య, వెంపటి శ్రీనివాస్, రాజప్రసాద్, నకిరేకంటి సైదులు, కృష్ణమాచారి, ఎల్లయ్య చారి, ద్రోణాచారి, సాగరాచారి, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

*చింతలపాలెం (ప్రభాత వార్త) డిసెంబర్ 3 :*



అనుమతి లేకుండా జగ్గయ్యపేట నుంచి చింతలపాలెం మండలానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏపీ 39 యుకే 2830 నెంబర్ గల ఓ టిప్పర్‌ను మంగళవారం పోలీసులు చింతలపాలెం గ్రామ శివారులో పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ అంతిరెడ్డి మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఫ్యాన్ కు ఉరి వేసుకుని యువకుడు మృతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త :*

ప్రేమలో విఫలమై మనస్థాపం చెంది ఫ్యానుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా మండల పరిధిలోని హనుమా పురం గ్రామానికి చెందిన రాగల్ల సాయికుమార్ 24 డిప్లమా చదువు తుండగా అదే కళాశాలకు చెందిన అమ్మాయి పరిచయం అయి అది కాస్త ప్రేమ వరకు దారి తీయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి మూడు నెలల క్రితం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లగా ఇరువురి కుటుంబ సభ్యులు పెద్దల సమక్షంలో వారికి సర్ది చెప్పి ఇంటికి పంపించారు. మనస్థాపానికి గురైన సాయికుమార్ మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకోగా గమనించిన తల్లిదండ్రులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# భవిత జూనియర్ కళాశాలలో ఆందోళనకు దిగిన ఏబీవీపీ నాయకులు

**ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకొని, వార్షిక పరీక్షల ఫీజులు ఎలా కట్టుకుంటారని ఆగ్రహం**

*దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 03:*

ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకొని, వార్షిక పరీక్షల ఫీజులు ఎలా కట్టుకుంటారని, గుర్తింపు లేని కళాశాలలో చదివితే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని కళాశాల ప్రిన్సిపాల్ ను ప్రశ్నిస్తూ మంగళవారం పట్టణంలో నూతన మినీ బస్టాండ్ వద్ద ఉన్న భవిత జూనియర్ ప్రైవేట్ కళాశాలలో ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. నల్లగొండ డి ఐ ఈ ఓ ప్రైవేటు యజమాన్యాలకు అమ్ముడు పోయి జూనియర్ కళాశాలలకు పర్మిషన్ లేకుండా విచ్చలవిడిగా ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని కళాశాల ఆవరణలో బయటాయించి నినాదాలు చేశారు. ఆందోళన విరమించాలని కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాప కులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా ఏబీవీపీ నాయకులు వినలేదు. కళాశాలకు గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేని భవిత జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు తమ పరిస్థితి ఏమిటో తెలియక ఆందోళనకు గురయ్యారు. అంతకుముందు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ జిల్లా ఇంటర్ బోర్డు అధికారికి ఫోన్ చేసి పర్మిషన్ లేకుండా ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకొని, వార్షిక ఫీజులు ఎలా కట్టుకున్నారని అడగా సరైన సమాధానం ఇవ్వకుండా జిల్లా ఇంటర్ బోర్డు అధికారి ఫోన్ పెట్టేశాడు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అనుమతి లేని కళాశాలలపై చర్యలు చేపట్టి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏబీవీపీ నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ వోని సంతోష్, శంకర్, ప్రేమ్, ప్రవీణ్, బన్నీ, ఆకాష్, విజయ్, చెన్న, నాగరాజ్, విద్యార్థులు ఉన్నారు.



## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

*కోదాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:*

ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనాథ ఆశ్రమ నిర్వాహకులు శనగల జగన్మోహన్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కోదాడలో అనాథాశ్రమం స్థాపించి దివ్యాంగులకు ఆశ్రయం కల్పించి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి





**కోదాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పైడిమరి సత్యబాబు పేర్కొన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్క రించుకొని పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీకాంతాచారి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ప్రాణ త్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం, కేసీఆర్ దీక్ష, తెలంగాణ వాదుల పోరాటాలు ఏకం కావడం వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది అన్నారు. శ్రీకాంతాచారి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, కౌన్సిలర్లు మామిడి రామారావు, మేదర లలిత, మహిళా నాయకు రాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, ఎం.డి.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, చింతల లింగయ్య, షేక్ ఖాజా, మహ్మద్ షాకీర్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, జానీఆర్ట్స్, గొర్రె రాజేష్, గంధం శ్రీను, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసం ఉంటే దివ్యాంగులూ అద్భుత విజయాలు సాధించవచ్చు

**వైకల్యం శరీరానికి మాత్రమే మనసుకు కాదు**



**అనంతగిరి డిసెంబర్ 03 ప్రభాత వార్త:** వైకల్యం శరీరానికి మాత్రమే మనసుకు కాదని, ఆత్మ విశ్వాసం,పట్టుదల ఉంటే దివ్యాంగులూ అద్భుత విజయాలను సాధించవచ్చని తహశీల్దార్ హిమబిందు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని భవితా కేంద్రాల ఆధ్వర్యంలో జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీల నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా దివ్యాంగుల దినోత్సవం జరుగుతుందన్నారు.దివ్యాంగులు తమ అంగవైకల్యం చూసి కుంగిపోవద్దన్నారు.జీవితంలో చదువు అత్యంత కీలకమైనదని,చదువుతోనే మనం మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చునని పేర్కొన్నారు.దివ్యాంగులు పట్ల ప్రేమ,అనురాగం,శ్రద్ధ,ప్రోత్సాహం ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ హెచ్ఎం సలీమా, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బాలాజీ నాయక్, ఐ ఈ ఆర్ పి మమత ఓంకారమ్మ, సీఆర్పీలు వెంకటరమణ,హైమావతి, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవం

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త.**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని బృందావనపురం ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రంలో మంగళవారం విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దివ్యాంగులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రారెడ్డి, ఎం సురేష్, సరళ కుమారి, ఉమల అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. "ప్రపంచ వికలాంగుల దినోత్సవం" మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బృందావనపురం గ్రామంలో గల భవిత కేంద్రం నందు ,నిళిగి తీ.సరళ కుమారి, ఆయ తీ.ఉమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ నయినది. ఈ కార్యక్రమంలో వికలాంగ విద్యార్థినీ,విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గి. భద్రారెడ్డి, లీ.సురేష్, అంగన్వాడీ టీచర్లు, ఆయ, మధ్యాహ్న భోజన దిదిటీ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**చిలుకూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త.**
మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గురవయ్య మాట్లాడుతూ మండలంలోని వికలాంగ విద్యార్థులందరూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారికి వచ్చే నెల నెల బత్యం ఉపయోగించుకోవాలన్నారు ప్రతి బుధవారం భవిత సెంటర్ చిలుకూరులో ఫిజియోథెరపీ డాక్టర్ అందుబాటులో ఉంటారని ఆయన సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ టీచర్ సుమలత. పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

**కోదాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్ అన్నారు మంగళ వారం పట్టణం లోని ఆ సంఘ కార్యా లయంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లా తో కలిసి సంఘ నిధి నుండి పది మంది సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లా, సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, లాల్ బాబు, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడ వార్త



## విధుల్లోకి కొత్త కానిస్టేబుల్స్

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త.**



నడిగూడెం పోలీస్ స్టేషన్కు నలుగురు కొత్త కానిస్టేబుళ్లను నియ మించినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఇద్దరూ మహిళా కానిస్టేబుళ్లు మరో ఇద్దరు పురుష కానిస్టేబుల్ విధుల్లో చేరారు అన్నారు. వీరంతా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారన్నారు. వారికి శాఖా పరంగా చేయాల్సిన డ్యూటీలను కేటాయించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వారిని అభినందించారు.

## ఎరువులు ధరలను తగ్గించాలి

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త.**
పెంచిన ఎరువుల ధరలు రైతులపై భారం పడినందున వెంటనే తగ్గించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించిన తరుణంలో ధరలు పెంచుతూ పోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. వానాకాలం రైతు భరోసా ఇవ్వకపోవడం సంక్రాంతి తర్వాత యాసంగి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. సన్న రకం ధాన్యానికి మాత్రమే 500 రూపాయల బోనస్ ఇవ్వడం సమంజసం కాదన్నారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలన్నారు. డి ఏ పి తదితర ఎరువుల ధరలను తగ్గించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

**ఏడిఏ ఎల్లయ్య**

**మునగాల డిసెంబర్ 3 ప్రభాతవార్త**
రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోదాడ ఏడిఏ ఎల్లయ్య అన్నారు. మంగళవారం మునగాల మండలంలోని పలు విత్తనాల,ఎరువుల, పురుగుమందుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం వ్యవసాయ రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని సూచించారు, రికార్డులను తనిఖీ చేశారు, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు తో పాటు డీలర్లు చలసాని ప్రసాదరావు శంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు .



## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**మునగాల డిసెంబర్ 3 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శారీరకంగా విక లాంగుల అయినప్పటికీ మానసిక స్థైర్యంతో ముందుకు పోవా లన్నారు. వికలాంగులు మనోవేదన గురికా వద్దన్నారు. మనోధైర్యమే కొండంత అండ అన్నారు. అనంతరం ఆటల్లోగెలుపు పొందిన దివ్యాం గుల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ నిళిశి లు కవిత, శ్రీదేవి దిళిశి లు వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, కోటేశ్వర రావు లిదీతి ప్రసాద్, శ్రీను లు,దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 03 ప్రభాతవార్త:



ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వవేడుకలను మంగళవారం నాడు పీఏ పల్లి మండలంలో ని విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ, వెంకటయ్య మాటాడుతూ దివ్యాంగులకు చేయూతనందిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు ఎర్ర వెంకటమ్మ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నాయని, వాటిని వినియోగించుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆమె తెలిపారు, వికలాంగం శరీరానికి తప్ప మనసుకు కాదని ఆమె అన్నారు, దివ్యాంగులు చదువుకొని ఉన్నత స్థానాలలో ఎదగాలని ఆమె కోరారు, ప్రతి సంవత్సరం ఈ విధంగా నిర్వహించడం వలన దివ్యాంగులలో మానసిక స్థైర్యం పెరుగుతుందని అన్నారు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్, ఉపాధ్యాయులు సైదులు, మాధవి, ప్రేమ్ సాగర్, రాందాస్, సిబ్బంది బి, వెంకటేశ్వర్లు, లచ్చిరాం, తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కె. కృష్ణమోహన్ ను సరెండర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి ఆదేశించారు.

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 3



మంగళవారం ఆమె వల్లాల మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వంటగదిని, వంటగదిలోని సరుకులను, వంటగది పరిసరాలను, అదేవిధంగా పాఠశాల పరిసరాలను తనిఖీ చేసిన సందర్భంగా వంట గదిలో అపరిశుభ్ర వాతావరణం ఉండడం, అంతేకాక సరుకులు, కూరగాయలు అన్నింటిని శుభ్రంగా ఉంచకపోవడం ,వీటన్నింటి పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. కృష్ణ మోహన్ ను సరెండర్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారితో వివిధ అంశాలపై ప్రశ్నలు జవాబులు అడిగి తెలుసుకున్నారు

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జై వీ రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 3:** కార్మికుల సంక్షేమంతో పాటు మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలో ఏడాది ప్రజాపాలన విజోత్సవాలలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు.మున్సిపాలిటీలో మాలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులందరికీ చీరలు, డ్రస్సులను పంపిణీ చేశారు. అదేవిధంగా రెండు సమభావన సంఘాలకు 30 లక్షల రూపాయల రుణాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి , కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, వర్ర వెంకటరెడ్డి, ప్రసాద్ నాయక్, నలబోతు వెంకటయ్య, అన్నేపాక శ్రీనివాస్, చాపల సైదులు, నాయకులు కాకునూరు నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, ఆంజనేయులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు అస్వస్థకు గురి









పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 03 ప్రభాతవార్త;

నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల బాలిక ఆదర్శ పాఠశాలలో సాయంత్రం భోజనం తిని ఐదుగురు విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన మంగళవారం నాడు చోటు చేసుకుంది, అస్వస్థతకు గురైనటువంటి విద్యార్థులను వెంటనే స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకపోగా వారి పరిస్థితి విషమంగా ఉండడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పాఠశాల విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజుల నుంచి భోజనం సరిగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సంబంధించిన అధికారులకు విద్యార్థులు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, భోజనం చేసిన కొద్దిసేపటికే కడుపులో నొప్పి విపరీతంగా వస్తుందని నాలుగు రోజుల నుంచి సరైనటు వంటి భోజనం చేయడం లేదని విద్యార్థులు తెలిపారు, నాలుగు రోజుల నుంచి అల్పాహారం తినే ఉంటున్నామని భోజనం తినాలంటే చాలా భయంగా ఉందని పలుమార్లు పాఠశాల ఉపాధ్యాయులకు మరియు సంబంధించిన అధికారులకు తెలిపిన గాని పట్టించుకోవడం లేదని అన్నారు,అస్వస్థత కు గురైనటు వంటి విద్యార్థులు ఇందు, మోనిక, మల్లేశ్వరి, పూజిత లను అంబులెన్స్ లో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది, విషయం తెలుసుకున్న పీఏపల్లి తాశీల్దార్ పాఠశాల విద్యార్థుల దగ్గరికి వెళ్లి విచారించగా మా హాస్టల్లో గత నాలుగు రోజుల నుండి నాసిరకం బియ్యం ముక్క వాసన వస్తుందని పలుమార్లు మేడంకు చెప్పిన మేము ఏమి చేయలేము పైనుండి అలాంటి బియ్యం వచ్చినయని చెబుతున్నారు, వండిన ఆహారాన్ని చాలా మంది విద్యార్థులు తినకపోవడంతో తిన్న విద్యార్థులు వెంటనే కళ్ళు తిరగడం వాంతులు అయి క్రింద పడిపోవడం జరిగింది, సార్ మా పాఠశాలలో మాకు చాలా ఇబ్బందులు ఉన్నాయి మా గురించి ఎవరు పట్టించుకోవడంలేదని విద్యార్థినిలు తమ ఆవేదన తహాశీల్దార్ విన్నపించుకున్నారు.

# పత్తిని కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

...అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా కొనుగోలు

...అధికారులు ,మిల్లుల యాజమాన్యం కుమ్మక్కు

...ఆగ్రహించిన రైతులు,పత్తి కొనుగోలు చేయాలంటూ రాస్తారోకో





**చింతపల్లి,3డిసెంబర్,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శివసాయి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అధికారులు,కాటన్ మిల్ యాజమాన్యం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై రైతులు ఆంధోళనకు దిగారు. సుమారు రెండు గంటల పాటు రాష్ట్ర రహదారిపై పత్తి లోడు ట్రాక్టర్ను రహదారికి అడ్డంగా పెట్టి రైతులు బైఠాయించడంతో నసర్లపల్లి నుండి చింతపల్లి మండల కేంద్రం వరకు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తేమ సాకు చూపి సిసిఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయడంలేదని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. వర్షాలు భారీగా కురవడంతో ఇప్పటికే నష్టాలపాలయ్యామని చేతికి వచ్చిన కొద్దిపాటి పంటను కూడా తేమ సాకు చూపి కొనుగోలు చేయడంలేదని రైతులు వాపోయారు. రైతుల పంటను కాకుండా దళారులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. రాత్రి సమయంలో పత్తి మిల్లు యాజమాన్యం తమ సొంత వాహనాలను మిల్లులో ఉంచి ఉదయాన్నే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులు ఆంధోళనకు దిగారన్న సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరకుని రైతులతో మాట్లాడి తాము ఉన్నతాధికారులతో మాట్లాడతామని సర్దిచెప్పి ఆంధోళన విరమింపజేశారు.పత్తి మిల్లు యాజమాన్యం ,సిసిఐ అధికారులు తమని రోజుల తరబడి నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు షీ టీమ్ ద్వార అవగాహన సదస్సు

డి. స్. పి. రాజశేఖర్ రాజు.



**నిడమానూర్ డిసెంబర్3 ప్రభాతవార్త** నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇటీవల జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకుని విద్యార్థిని విద్యార్థులకు మంగళ వారం మిర్యాలగూడ డి. స్. పి. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీం సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ర్యాగింగ్, ఈ వ్ టీచింగ్, డ్రగ్స్ పై, సైబర్ క్రైమ్ పై టి సేఫ్ యాప్, ఫోక్స్ చట్టం మరియు డయల్100పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ. జనార్దన్ గౌడ్, ఎస్సై గోపాల్ రావు, ఆదర్శ ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఫోరమ్ నిర్వహిచిన అధికారులు

నిడమానూర్ డిసెంబర్3 ప్రభాతవార్త




నిడమనూరు మండల్ పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 14 సామాజిక తనికి నిర్వహించారు 584 వర్కులకు 2003 ఏప్రిల్ నుండి2024 మార్చ్ వరకు నాలుగు కోట్ల 85 లక్షలు ఖర్చు చేశారు 22000 ఫైన్ వేశారు ఎఫ్ యు టి ఏ లకు 24000 డ్యూ వేశారు తనిఖీలో భాగంగా పిడి నవీన్ కుమార్ పాల్గొని తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ డి ఎస్ యామిని,బాలకృష్ణ ఏవివో గౌతమి అంబుడ్ స్ నేను గౌరీ ఏ డి ఓ వేణుగోపాలరావు ఎంపీడీవో వెంకటేశం ఏపీ ఓ శ్రీనయ్య పిఆర్ ఏఈ సాయి ప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ లు ఈజీఎస్ సిబ్బంది తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోపిడీ చేస్తున్న సిసిఐ కొనుగోలు కేంద్రం అధికారులు

..సిసిఐ కేంద్రం ఎదుట రైతుల ధర్నా

**మునుగోడు,3డిసెంబర్,(ప్రభాతవార్త):** నాణ్యత,తేమ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని మంగళవారం మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో ఉన్న సిసిఐ కొనుగోలు కేంద్రం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ మిల్లును లీజుకు తీసుకున్న యాజమాన్యం, సిసిఐ అధికారులు దళారులతో ఏకమై కొంపల్లి గ్రామానికి చెందిన పత్తి రైతుల పత్తిని కేంద్రానికి తెస్తే తేమ ,నాణ్యత పేరుతో కటింగులు పెడుతూ రైతులను మోసం చేస్తున్నారని రైతులు తాము పండించిన పంటను సిసిఐలో అమ్ముకోవడం కోసం వస్తే అనేక సాకులు చెబుతూ రైతుల పత్తిని తేమ ,నాణ్యత సాకుతో ఒక ట్రాక్టర్‌కి రెండు నుండి మూడు క్వింటాళ్ల కటింగ్ పెడుతున్నారని ,దళారుల పత్తిని నేరుగా తీసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని మునుగోడు వ్యవసాయ డివిజన్ అధికారి వేణుగోపాల్, ఏఈవో పద్మజా,మునుగోడు ఎస్ఐ రవికుమార్ అక్కడికి చేరుకుని రైతులతో



కొనుగోలు కేంద్రాలలో కటింగ్‌లు చేస్తున్నట్లు తమ దృష్టికి తేవాలని సూచించారు. అధికారుల సూచన మేరకు రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మక్కెన అప్పారావుఉ, పిఎసిఎస్ డైరెక్టర్ మదరగోని యాదయ్య, దాం యాదయ్య, బోయపర్తి ప్రసాద్,జీడిమడ్ల రమేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## అంతంపేటలో వివాదాస్పద నిర్మాణంపై పంచాయతీ కార్యదర్శి విచారణ

..పోటాపోటీగా ఘర్షణకు దిగిన ఇరువర్గాలు



**మర్రిగూడ,3డిసెంబర్,ప్రభాతవార్త):** గట్టుప్పల్ మండలంలోని అంతంపేటలో వివాదాస్పద ఇంటి నిర్మాణంపై పంచాయతీ కార్యదర్శి మంగళవారం విచారణ చేపట్టారు. తన ఇంటి నిర్మాణానికి అడ్డుగా రాతి కడీలు నాటి దౌర్జన్యం చేస్తున్నారని గ్రామానికి చెందిఆన తొర్రమాటి కోటప్ప సోమవారం ప్రజావాణిలో గ్రామంలోని కొందరు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కోటప్ప ఇంటి నిర్మాణం వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. కోటప్ప తన ఇంటిని ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిలో కడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు వరనఆగల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులు కలుగ జేసుకొని సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డుకు మహర్దశ

...హర్షం వ్యక్తం చేస్తున్న పడమటితాళ్ల గ్రామ ప్రజలు



**చండూరు రూరల్,3డిసెంబర్,ప్రభాతవార్త):** ఎన్నో ఏళ్లుగా పడమటితాళ్ల గ్రామానికి రోడ్డు వస్తుందని ,ఆపద వస్తే త్వరగా మండల కేంద్రం చేరుకోవచ్చనే ఆశ ఇప్పటితో నెరవేరింది. మంగళవారం పడమటితాళ్ల గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చండూరు పట్టణ పొలిమేర నుండి ఆర్అండ్‌బి రోడ్డు పడమటి తాళ్ల వరకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన బిటి రోడ్డు పనులు మంగళవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు,గంట సత్యం, మాజీ సర్పంచ్ మేకల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ గంట తులశయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జిల్లా శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట నరసింహ, జిల్లా నరసింహ, సోము, మల్లేష్, ఋషిపాక శంకర్,జక్కర్తి రవి, గాలెంక గోపి,రామస్వామి,సోము నరసింహ,జిల్లా శ్రీరాములు, సింగం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



**చింతపల్లి,3డిసెంబర్,ప్రభాతవార్త):** చింతపల్లి మండల పరిధిలోని కుర్మపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు పడుతున్నారని పాఠశాల హెడ్మాస్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీ గోడ లేనికారణంగా విద్యార్థులకు ఇబ్బందు లకు ఎదురవు తున్నాయని, ఆటలు ఆడుకునే సమయంలో, మధ్యాహ్న భోజన సమయంలో వరాహాలు వస్తుండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ప్రహరీ గోడ మంజూరు చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

మాజీ ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య

**కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త** దైవచింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ దేవాలయములో ఒరుగంటి శ్రీనివాస్ లలిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తి భావన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ, ఆలయ గురుస్వాములు ఒంగూరి లక్ష్మయ్య(పూల స్వామి) గాదగోని వెంకన్న గౌడ్, కొంపెల్లి నరసింహులు కలిసి వారికి మెమోంటో అందజేసి శాలువాతో మనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, అయ్యప్ప గురు స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ గిరిబాబు

**మర్రిగూడ,3డిసెంబర్,(ప్రభాతవార్త):** మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా దేవరకొండ డిఎస్పీ జి.గిరిబాబు మంగళవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిస రాలు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహ రించాలని, సమస్య లను త్వరగా పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లల్లో తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఫిర్యాదు దారుల్లో కలిగేలా పోలీస్ సిబ్బంది వ్యవహరించాలని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట నాంపల్లి సిఐ నవీన్‌కుమార్, మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చింతపల్లి,3డిసెంబర్,ప్రభాతవార్త):** చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన శెట్టిమల్ల విక్రమ్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో మరణించిన విషయం తెలుసుకొని చింతపల్లి మండల మాల మహానాడు నాయకులు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య, రాష్ట్ర కన్వీనర్ నల్లావెల్లి సంజీవ, మండల కోకన్వీనర్ గెంటెల ఆంజనేయులు, కూన యాదయ్య,మండల కన్వీనర్ నల్లవెల్లి సైదులు, హైద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆరుట్ల శంకర్, నారిమల్ల యాదయ్య, నారిమల్ల రమేష్, శ్రీను,నాగటి వెంకటేష్, భూతం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవాలు

...మహిళా సంఘాల సభ్యుల రంగోలి



**చండూరు,3డిసెంబర్,ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జరిగే ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మహిళా సంఘాల సభ్యులతో రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం నుండి ఎస్‌బిఐ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం సభ్యులకు బ్యాంకు లింకేజి చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులకు డాక్టర్ మాసరాజు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో శ్రీదేవి, తహసీల్దార్ దశరథ,మున్సిపల్ కమీషనర్ మున్నాన్, ఎంపిడివో రామిరెడ్డి, కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నేపర్తి శేఖర్, వార్డు ఆఫీసర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, మంచుకొండ సంజయ్, మహిళా సంఘాల సభ్యులు,కోఆప్షన్ సభ్యులు,చండూరు మండల ఎంపిడివో ,మున్సిపల్ మేనేజర్ అరుణ మెప్మా,ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్లు,జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బస్సుల రాకపోకలకు అంతరాయం

**చింతపల్లి,3 డిసెంబర్,(ప్రభాతవార్త):** చింతపల్లి మండలం మాల్ బస్ స్టేషన్‌లో సిసి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో నేటి నుంచి 15 రోజులపాటు మాల్ బస్ స్టేషన్‌లోకి బస్సులు వెళ్లవని డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెయిన్ రోడ్డుపైన మాత్రమే బస్సులు నిలపడం జరుగుతుందని పేర్కొన్నారు. మాల్ బస్ స్టేషన్ పరిధిలోని ప్రయాణికులు గమనించి ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.



# మహిళా శక్తి పథకం మహిళా సంఘాల చెక్కులు పంపిణీ





### పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 3** మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు ర్యాలీ నిర్వహించి అనంతరం పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి పథకం మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వచ్చింది ఇందిరమ్మ రాజ్యం.. 585 సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలు ఇప్పుడు మీకు అందిస్తున్నాం....!!ఇందిరమ్మ రాజ్యం వస్తే వడ్డీ లేని రుణాలు ఇస్తాం అనీ ఆనాడు ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది నేడు అమలు చేసున్నాముఇందిరమ్మ రాజ్యంలో మహిళలను శక్తి వంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం కేసీఆర్ 10 సంవత్సరాల్లో 7 లక్షల కోట్ల అప్పు చేశారు మహిళకు ఉచితంగా బస్సు, 500 గ్యాస్, 200 యునిట్ కరెంట్ లాంటి హామీలకు అమలు చేస్తున్నాం కేసీఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో డబల్ బెడ్రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వలేదు మన నియోజకవర్గంకి 3500 ఇండ్లలను కేటాయించడం జరిగిందిమీకు ఒక మహిళ శక్తి బిల్డింగ్ కూడా త్వరలో మంజూరు చేస్తాను త్వరలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తాం గతంలో 5 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఉండేది నేడు అది 10 లక్షల వరకు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చెవ్వు గోని రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపాలిటీ కమిషనర్ బాలయ్య వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి స్థానిక కౌన్సిలర్లు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు, రూ. 4 లక్షల వ్యయంతో నిర్మించనున్న మట్టి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, బట్టు ఐలేష్, దుబ్బాక అమరేందర్ రెడ్డి, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, అద్దెల లింగారెడ్డి, గోపగోని నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# దేవాలయం, ప్రభుత్వం భూములను పరిశీలించిన అధికారులు

### భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయం, ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి కంపెనీలు, హోటల్ నిర్మాణ పనులతో పాటు ప్రైవేట్ వెంచర్లకు రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని ఈభూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని కోరుతూ ఆగ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఇటీవల జిల్లా కలెక్టర్, రెవెన్యూ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. ఈనేపథ్యంలో మంగళవారం చిట్యాల తహశీల్దార్ కృష్ణనాయక్, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నెపర్తి సులోచన, డివిజన్ ఇన్స్పెక్టర్ బి. సుమతి, ఈవో అంబటి నాగిరెడ్డిలు గ్రామస్తులతో కలిసి ఆలయ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ భూముల సమీపంలో నిర్మాణంలో ఉన్న హోటల్ ఇతర కంపెనీల పనులను నిలిపివేయాలని, ప్రభుత్వ, దేవాలయం భూముల్లో సర్వే చేపట్టి హద్దులు నిర్ణయించే వరకు ఇక్కడ అనుమతులు ఎలాంటి పనులు చేపట్టినా సంబంధిత వ్యక్తులు,



వాహనాలపై చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని చెప్పినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకుడు ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి, ఏర్పుల దామోదర్, ఏర్పుల గణేష్, చింతకింది అజయ్, ఏర్పుల సునీల్, ఎర్పుల శ్రీనాథ్, మహేష్ పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత.

**చిట్యాల , డిసెంబర్ 03, ప్రభాతవార్త**



మానసిక ప్రశాంతతకు యోగా ఎంతగానో దోహదపడుతుందని చిట్యాల మండల విద్యాధికారి పి. సైదానాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యక్షంగా యోగాసనాలను ప్రదర్శించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవనాన్ని గడపవచ్చని అన్నారు. యోగా శిక్షకులు బజరంగ్ ప్రసాద్ ,వైష్ణవిలు పలు క్లిష్టమైన యోగాసనాలను ప్రదర్శించి వాటి సాధన తో కలిగే ప్రయోజనాలను ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, హోమియో డాక్టర్ తయ్యబా, ఫిజికల్ డైరెక్టర్ జానకి, ఉపాధ్యాయులు మధుమతి, శ్రీనివాస్, పద్మజ, కోణం శ్రీనివాస్, కవిత, సైదులు, ప్రసన్న, శైలజ, శంకరయ్య, సౌమ్య, శ్రీనివాస్, తిరుమల పాల్గొన్నారు

# 6 గ్యారంటీలు 66 మోసాలు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 66 మోసాలు చేయడం ప్రజలందరికీ తెలిసిపోయిందని, ఆ 6 గ్యారంటీల అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగిలయ్య అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండ కట్టేందుకు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు కొంవి శంకర్ ఆధ్వర్యంలో మండలంలోని గోపలాయిపల్లి నుండి ఎ.పి.లింగోటం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం నకిరేకంటి మోగిలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు మోసపూరిత గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు ఇక సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కూడా ఇప్పటివరకు ఎలాంటి హామీలను పూర్తి స్థాయిలో అమలు పరచలేదని రాబోయే రోజులలో గ్రామపంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఖచ్చితంగా బుద్ది చెప్తారని హామీలు అమలు పరిచేంతవరకు బిజెపి ప్రజల తరపున పోరాటం చేస్తుందని మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య, నాయకులు మల్లెబోయిన రమేష్, మేడబోయిన శ్రీనివాస్, ఏర్పుల లింగస్వామి, కూరెళ్ళ శ్రీను, మండల నాయకులు అక్కెనపల్లి సత్తయ్య, ఉడతల శ్రీనివాస్, మేడి గణప్ప, బ్రాహ్మణపురం లింగస్వామి, దెక్కంటి గణేష్, అంతటి రవి, పాలకూరి రమేష్, యాట చంద్రశేఖర్, బాత్క ప్రవీణ్, పానుగుల శివ, బెల్లి నరేష్, గట్టిగుండ్ల శివ సాయి, గణేష్, నరేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం

**పెద్దవూర, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**

క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని తొడిమ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిచర్ల విద్యార్థులకు క్రీడా దుస్తులను తొడిమ సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుల్లోగాని, ఆటల్లో గాని రాణించడానికి తన వంతుగా సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తొడిమ వెంకట్ రెడ్డి, దేరెడ్డి అనంతరెడ్డి, శ్రీను, సన్నపురెడ్డి, నర్సిరెడ్డి, హెచ్ఎం సుదర్శన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుని విజయోత్సవాలు జరుపుకుంటున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామం ఉదయ సముద్రం పైలాన్ ప్రాజెక్టు ను పరిశీలించడానికి ఈ నెల 7న రానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అంతా ఆయన పర్యటన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిశీలిస్తున్నారు.ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా మంగళవారం సాయంకాలం హెలిప్యాడ్ ఏర్పాటును మండల సిఐ నాగరాజు, ఎస్సై మరియు పోలీసు బృందంతో కలిసి పరిశీలించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు స్థానిక నాయకులు.అదే విధంగా పైలాన్ ప్రాజెక్టు ను పరిశీలించి తగిన సూచనలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన అనంతరం నిర్వహించే సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయి విజయవంతం చేయాలని కోరారు.ఆయన వెంట నాయకులు ఐతరాజు యాదయ్య, తదితరులు ఉన్నారు.



# ఈనెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రాక

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 3** రాష్ట్ర ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక సమాచారం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్, నల్గొండ మెడికల్ కళాశాల ప్రారంభం, స్కిల్ సెంటర్ తదితర వాటిని ప్రారంభించి అనంతరం నల్గొండలోని నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆయా కార్యక్రమాల వద్ద ఇన్చార్జి అధికారులు ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా బహిరంగ సభ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు .ఈ విషయమై ఆమె నీటిపారుదల శాఖ ,వైటీపీఎస్, మున్సిపల్ ,రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించారు .రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల



మేరకు తదుపరి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతోపాటు, ఏర్పాట్ల పై సూచనలను తీసుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# అవినీతి నిరోధక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 3*

పోస్టర్ విడుదల కార్యక్రమం శ్రీమతి. ఇలా త్రిపాఠి, ఐఏఎస్, కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్, నల్లగొండ జిల్లా. 2024 డిసెంబరు 3 నుండి 9వ తేదీ వరకు జరిగే అవినీతి నిరోధక వారోత్సవాలలో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా కలెక్టర్ పోస్టర్ లను విడుదల చేశారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రభుత్వే తర సంస్థల్లో అవినీతి రహిత సమాజం ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కలలుగన్న బంగారు తెలంగాణకు అవినీతి రహిత సమాజం దారి చూపుతుందని ఉద్ఘాటించారు. ప్రజల దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మరియు చట్టవిరుద్ధమైన మార్గాల్లో పనిని పొందడానికి మధ్యవర్తులు అవినీతికి పాల్పడే అవకాశాన్ని అరికట్టాలని ఆమె అన్ని ర్యాంకులు మరియు అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగులను హెచ్చరించారు. నల్గొండ రేంజ్ నల్గొండ సూర్యాపేట యాదాద్రి జిల్లాల ఉమ్మడి జిల్లా ఆఫీసర్ ఫోన్ నెంబర్ 91 543 88 918 తదుపరి కార్యక్రమంలో పాఠశాల మరియు ఇంటర్మీ డియట్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ర్యాలీలు నిర్వహించడం మరియు దోషులకు శిక్ష పడిన అవినీతి కేసుల్లోని ఫిర్యాదు దారులు, సాక్షులను సన్మానించడం వంటివి ఉంటాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. . జగదీష్ చందర్, దీశీశ తీ. వెంకట్ రావు తీ. రామారావు, పోలీసు ఇన్స్పెక్టర్లు, తిదితీ, నల్గొండ రేంజ్ మరియు సిబ్బంది. పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

..ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,3 డిసెంబర్,ప్రభాతవార్త:** గ్రామాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అననఅనరు.మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో ,కుర్మపల్లి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామంనుండి మండల కేంద్రానికి సిసిరోడ్డు,బిటిరోడ్డు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.అంతేకాకుండా మండలకేంద్రం నుండి జిల్లా కేంద్రానికి డబల్ రోడ్డు మంజూరు చేసేవిదంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిదంగా అన్ని గ్రామాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని ,అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.అనంతరం గోడుకొండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు.జాతీయ సైన్స్ ఫెయిర్లో ప్రతిభ కనబరిచిన తోట్ల అజయ్ కుమార్ను అభినందించారు. అదేవిదంగా అజయ్కుమార్ హర్యానాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ఫెయిర్లో పాల్గొనడంకోసం కావలసిన సహాయ సహకారాలను చింతపల్లి మండల మాజి ఎంపిపి



భవాని పవన్ 40 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజి జెడ్పీటిసిలు హరి నాయక్, నర్సింహ, అరుణ సురేష్ గౌడ్,మాజి ఎంపిపిలు రవి నాయక్, జిల్లా నాయకులు మాస భాస్కర్,అంగిరేకుల గోవర్ధన్, మాజి వైస్ ఎంపిపి శత్రాగ్న,దేవాలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్,గోపాల్, ఎంపిటిసిలు ఉప్పు శ్రీశైలం,కాశరం శ్రీను,నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,అంగిరేకుల జగదీష్,పిఎసిఎస్ మాల్ డైరెక్టర్ శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్,కృష్ణయ్య,నాగయ్య,ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ మిజ్జంపల్లి విద్యాధర్ చారి, పంచాయతీరాజ్ డిఈ జీవన్సింగ్, ఎంపిడివో సుజాత,పంచాయతీ కార్యదర్శి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వైకల్యం లోపం కాదు : ఎంఈవో తరి రాము

**పెద్దవూర, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** దివ్యాంగులకు వైకల్యం లోపం కాదని, సమాజంలో అందరితో పోటీ పడవచ్చని ఎంఈవో తరి రాము అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఆట పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. దివ్యాంగుల తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ రమేష్, సీజీవి కవిత, స్పెషల్ స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్పెషల్ ఎస్.జీటీ మహేష్, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శేషు, ఝాన్సీ, శ్రీనివాస్, సుదర్శన్, సీఆం పీలు పరమేష్, సక్రాం, విజయ, రమేష్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రబీ సీజన్ కు సరిపడా ఎరువులు,విత్తనాలు

జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్



**కట్టంగూర్,డిసెంబర్ 3, ప్రభాతవార్త** రాబోయే రబీ సీజన్లో జిల్లాలోని రైతాంగం ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సరిపడా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తెలిపారు. మంగళవారం కట్టంగూరు మండల కేంద్రంలోని రైతు వేదికను సందర్శించి మండలంలో రైతు రుణమాఫీ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. యాసంగి వరి నారుమడి యాజమాన్య విషయాలపై సిబ్బందికి, రైతులకు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఐటీపాముల గ్రామంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడిఏ మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు నాణ్యమైన ఉత్పత్తులను విక్రయించాలని, రైతులకు అధిక దిగుబడులు వచ్చే విత్తనాల విక్రయానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. విధిగా ప్రతి రైతు కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాలకు బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఏపీ ఎరువుకు బదులు నానో డి ఏ పి ని వినియోగించాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వై.గిరిప్రసాద్, ఏఈఓ లు పరుశురాం, నవీన్ లు ఉన్నారు.

# భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈఓ అంబటి అంజయ్య



**కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త** అంగవైకల్యంతో ఎవరు కుమిలి పోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర విద్యాశాఖ దివ్యాంగుల కోసం భవిత కేంద్రాల ద్వారా విద్యను అందించటం పాటు వారి పనులు వారు సొంతంగా చేసుకునే విధంగా ఐఈఆర్పీ టీచర్ల ద్వారా ప్రత్యేకత శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. మంగళవారం నాడు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో దివ్యాంగులైన విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. దివ్యాంగుల సంక్షేమం కోసమే భవిత కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇక్కడ విద్యతోపాటు ఫిజియోథెరఫీ తదితర శిక్షను ఇస్తారని ఈకేంద్రలో ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులైన విద్యార్థులు ఉన్నత విద్యను కూడా అభ్యసించడానికి ప్రభుత్వం మెసులుబాటు కల్పించిందని కావున ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయిని ఇందిరాదేవి, ఫిజియోథెరపిస్ట్ జి.భవానీ ఐఈఆర్పి వి.వెంకన్న పాల్గొన్నారు.

# నిరుపయోగంగా గెస్ట్ హౌస్

ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 3 ప్రభాత వార్త:
మండల పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు ,ఉన్నతాధికారులు విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన అతిథి గృహం(గెస్ట్ హౌస్) నిరుపయోగంగా మారింది. అతిథి గృహం (గెస్ట్ హౌస్) నిర్వహణ కు నిధులు మంజూరికి నోచుకోకుండా పోవడంతో గెస్ట్ హౌస్ ఆవరణలో కంపచెట్లు,పిచ్చి మొక్కలు పెద్దవిగా పెరిగి విషసర్పాలకు నిలయంగా మారింది. 2004 సంవత్సరంలో సుమారు రూ.7 లక్షల తో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఈ భవనాన్ని అప్పటి జడ్పీ చైర్మన్ కీత లక్ష్మమ్మ , రామన్నపేట శాసనసభ్యుడు వి.పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. కొన్నేళ్ల వరకు ప్రజా ప్రతినిధులకు ,అధికారులకు విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగపడింది. గతంలో మండల పరిషత్ నిధులతో భవన నిర్వాహనను నిర్వహించేవారు. ఏడాదిన్నరగా భవన నిర్వహణకు నిధులు మంజూరు కాకపోవడంతో గెస్ట్ హౌస్ భవనం తాళం కూడా తెరవడం లేదు. దీంతో పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగిపోయాయి. మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మారి శిథిల వ్యవస్థకు చేరుతుంది. అధ్వానంగా అతిథి గృహం పరిసరాలు... మండల కేంద్రంలో నిర్మించిన విశ్రాంతి భవనం నిర్వహణ లేక బూతు బంగ్లాను తలపిస్తుంది. పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెద్దవిగా పెరిగి అధ్వానంగా ఉంది. ఊడిచేవారు లేక భవన పరిసరాలు చెత్త చెదారంతో నిండిపోయాయి. శిథిల భవనంలా మారి లోపలకు అడుగుపెడితే దుర్వాసన వస్తుంది. లక్షలాది రూపాయల ఫర్నిచర్ దుమ్ము ,ధూళి పట్టి పాడవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణ కేంద్రంలోని అతిథి గృహంలో గల కంప,పిచ్చి మొక్కలను తొలగించి వినియోగంలోనికి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ..ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తా... ఎండిఓ .రాములు నాయక్. విశ్రాంతి భవన నిర్వాహనకు మండల పరిషత్ వద్ద నిధులు లేవు. విశ్రాంతి భవనం అధ్వానంగా మారడంతో మండల పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులకు ,అధికారులకు విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బందికరంగానే ఉంది. సమస్యను ఆలేరు శాసన సభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల. ఐలయ్య , ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాను.



# శ్రీకాంతాచారి త్యాగాన్ని తెలంగాణ ప్రజలు మరువలేని.

మోత్కూర్ డిసెంబర్ 3 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో శ్రీకాంతాచారి త్యాగాన్ని ఎవరు చెరిపేది కాదని మరిచిపోయేది కాదని అధికార పార్టీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొనియాడారు మంగళవారం మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతి సందర్భంగా తల్లిదండ్రులు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారుత్యాగం మీ కుటుంబం పై ఎవరికి ఎలాంటి వివక్షత ఉండదని కాంగ్రెస్ పార్టీ మరచిపోకుండా తగిన న్యాయం చేస్తుందని అన్నారు గత ప్రభుత్వం మీ కుటుంబాన్ని మరిచిన అమరుల త్యాగం ఫలితంగా వచ్చిన తెలంగాణను కాంగ్రెస్ పార్టీ మరవదని సోనియాగాంధీ ఇచ్చిన త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ఆయన అన్నారు దేశంలోనే చిన్న రాష్ట్రాలకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమని సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేయకుండా గత పాలకులు వివక్షత చూపారని వాటిని చెరిపే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన ఉంటుందని అన్నారు జిల్లా మంత్రులం ఎమ్మెల్యేలం అందరం కూర్చుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకరమ్మ ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సామిస్య పరిష్కారం దిశంగా కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పదవిలో ఉన్న వారు మర్చిపోయి గత పాలకులు విస్మరించారనిస్థానిక ఎమ్మెల్యే కూడా తన సొంత నియోజకవర్గంలో ఉన్న మర్చిపోయి సభకు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కంటి తడి పెట్టారు సభకు రావాలని స్థానిక ఎమ్మెల్యే స్వయంగా ఆహ్వానించిన రాకపోవడం దుఃఖం కలిగిస్తుందని దుఃఖం కలిగిస్తుందని ఆత్మబలిదానం చేసుకున్నఆత్మబలిదానం చేసుకున్న ఈ ప్రాంత వాసి తన కొడుకు బలిదాన ఫలితమే తెలంగాణ ప్రాంత రాజకీయ నాయకులకు బిక్ష అని ఆమె అన్నారు తన కుటుంబాన్ని విస్మరించడం తగదని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మా కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె కోరారు అప్పుడే శ్రీకాంత్ ఆచారి కి నిజమైన నివాళి అని ఆమె అన్నారు శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ సమావేశంలో శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారి తమ్ముడు రవి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మాజీ అధ్యక్షుడు పైల సోమిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి నూనె ముంతల వెంకటేశ్వర్లు అవిశెట్టి అవిరి మల్లు జి రామచంద్రన్ పేల పూడి మధు పాల్గొన్నారు







# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చు

వలిగొండ డిసెంబర్ 3 ప్రభాతవార్త :
ఆయిల్ పాము సాగు చేసినట్లయితే రైతులు అధిక లాభాలు పొంది ఆర్థికంగా బలపడతారని తెలంగాణ ఆయిల్ పేడ్ కార్పొరేషన్ జిల్లా ఇన్చార్జి ఖాజా మొయినుద్దీన్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని దుప్పల్లి గ్రామంలో రైతు చెరుకు కేశవ గోపాల్ వ్యవసాయ క్షేత్రంలో గత రెండు సంవత్సరాల క్రితం వేసిన ఆయిల్ పామ్ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటగా బొప్పాయి పంటను వేసి ఎకరాకు 50 వేల రూపాయలు లాభాన్ని పొందినట్టు రైతు తెలిపారన్నారు. ఆయిల్ పామ్ వేసుకున్న రైతులకు నాలుగవ సంవత్సరము నుండి దిగుబడి మొదలవుతుందని, ఒక్క ఏడాదిలోనే ఆయిల్ పామ్ గెల ధర 7,000 రూపాయలు పెరిగిందని, టన్ను ధర 20,413 రూపాయలకు చేరిందని, ఏడాది ఎకరా కి 1,50,000 రూపాయలు ఆదాయం గ్యారెంటీ అని అన్నారు. ఎకరాకి 50 వేల రూపాయల వరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతుకు అందజేస్తుందని అన్నారు. రైతు పండించిన గెలలను ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ నేరుగా రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు పంటను అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదని రైతులకు సూచించారు. సమాచారం కోసం 7989580603 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఒ ప్రవీణ్ కుమార్, పి ఎం ఒ లు, ఫీల్డ్ ఆఫీసర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి బైక్ ర్యాలీ

### గ్యారంటీల గారడీతో గద్దెనెక్కి ప్రజలను తొక్కేస్తున్నారు

భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త:
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బైక్ ర్యాలీ అసెంబ్లీ కన్వీనర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథలు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారింది పాలకులే పాలన కాదు అని కాలేశ్వరం తో కెసిఆర్ కోట్ల దోపిడీ చేస్తే రేవంత్ కాంగ్రెస్ మూసి సుందరీ కరణ పేరుతో కాంగ్రెస్ లక్షన్నర కోట్ల దోపిడీ చేస్తున్నారని గ్యారెంటీల గారడీతో గద్దెనెక్కి ప్రజలను, రైతులను మోసం చేస్తూన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ నుండి తరిమివేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్ల నర్సింగరావు, చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నీలం రమేష్, వైజయంతీ, ఎల్ఎన్ గౌడ్, పట్నం కపిల్, కౌన్సిలర్లు బోర్ర రాకేష్, జనగం నరసింహా చారి కవిత, ఉదయగిరి విజయ్ కుమార్, ఉదారి లక్ష్మీ సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కిషన్ జీ, రాజు,కోళ్ళోజు సతీష్, కానుకుంట్ల రమేష్, బాలస్వామి, ఉషా కిరణ్, మల్లికార్జున్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# 66 మోసాలతో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి

గుండాల డిసెంబర్ 3 ప్రభాతవార్త :
బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బైకు ర్యాలీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారంటీలు ,66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని ,పింఛన్ లబ్దిదారులకు నెలకు 4000 ఇస్తామని మోసం చేసి కొత్త పెన్షన్లను మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద కళ్యాణ లక్ష్మి ,తులం బంగారం, మహిళలకు 2500 ఇవ్వకుండా సంవత్సర కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా చేయకుండా డిక్లరేషన్ ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో పరిపాలన చేసే నైతిక అర్హత లేదని ఆయన విమర్శించారు .ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెరిగే శ్రీనివాస్, గుండాల మండల బిజెపి అధ్యక్షుడు రావుల మల్లేష్ ,యువమోర్చా మండల అధ్యక్షుడు సింగారం సోమరాజ్ ,నాయకులు పింగళి విజయ్ రెడ్డి ,నాగిరెడ్డి ,శేఖర్ ,అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ పటిష్టతపై దృష్టి సారించాలి

**అదాని అంబానీలకు మోడి సర్కార్ గులాం**

**-రేవంత్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి**

**రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టత లేదు**

**-సిపిఎం మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



*మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సమరశీల, ప్రజా కార్మిక, కర్షక పోరాటాలద్వారా పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 2 నుండి 3 వరకు నిర్వహించే సిపిఎం పార్టీ 21వ జిల్లా మహాసభలో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రతినిధుల సభలోఅయన మాట్లాడుతూ గత మూడేళ్లలో పార్టీ కార్యక్రమాలపై సమీక్షా చేసుకుంటూ లోటుపాట్లను సవరించుకుంటూ భవిష్యత్ కార్యాచరణ రూపొందిం చుకోవాలన్నారు. హక్కుల సాధన కొరకు ప్రజా ఉద్యమాలు నిర్మించుకో వాలని, ఇలాంటి పోరాటాల ద్వారానే ప్రభుత్వాల మెడలువంచవచ్చున్నారు. అందుకు పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు పార్టీ పరిధి విస్తరణపై చర్చించుకుంటూ పార్టీ బలోపేతానికిరాజకీయ పరిస్థితులు కలిసి రావాలన్నారు. కేంద్రంలోని మోడి సర్కార్ బడా కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు అనుకూలంగా వ్యవహరిస్తూదేశాన్ని అప్రతిష్టపాలు చేస్తున్న మోడి నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై స్పందించకుండా ఉత్స వాలుజరుపుకోవడంలోని అంతర్యమేమిటన్నారు. అరు గ్యారెంటీలను అమలు చేయకుండా రైతు భరోసా రైతు రుణమాఫీ స్పష్టత లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, మూసి హైడ్రాబాద్‌తో ప్రజలను డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.పేదల ఇండ్లు కూలగొట్టే హైడ్రా సరైంది కాదని, మూసి ప్రక్షాళన సమర్థనియమేనని, ప్రక్షాళన వేరు అధునీకరణ వేరన్నారు. హైడ్రాపేరుతో 15వేల పేదల ఇండ్లను కూలగొట్టడం గర్హనీయమని, కూలగొట్టే ముందు కొత్త ఇండ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ఫార్మసిటి పేరుతోలగచర్లలో 3వేల ఎకరాల భూములను గుంజుకునే ప్రయత్నంలో కలెక్టర్‌ని నిలదిస్తే సిపిఎం కార్యకర్తలు అరెస్ట్ చేయడంతో పాటు అర్ధరాత్రిఇండ్లపై పడి మహిళలను ఇబ్బందులకు గురి చేయడం ప్రజాస్వామ్యమా అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కొరబడిందని, ప్రతిప క్షాలత ో మాట్లాడకుండా రేవంత్ ప్రభుత్వం చేతల్లో నిర్బంధ కాకుండా ప్రయత్నిస్తుందన్నారు. 2013 చట్ట ప్రకారం పంటలు పండని, సీలింగ్ భూములను పారిశ్రామిక రంగానికి భూసేకరణ చేయాలని, దాన్ని విస్మరించి గిరిజన భూములను తీసుకోవడం సహేతుకం కాదన్నారు. మహాస భలోప్రతిపాదించిన పలు తీర్మానాలను అమలు చేసి ప్రజా పోరాటలకు రూపకల్పన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రకమిటి సభ్యులు చెరుపల్లిసీతారాములు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్,



సయ్యద్ హాసం,జిల్లా కమిటిసభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మల చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, మల్లుగౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వీరాచారి, అయూబ్, వాడపల్లి రమేష్, రెమడాల పరుశురాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ అంజద్, రవినాయక్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడుఎండి అలీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి 6వేల పెన్షన్ అందించాలి

**-విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్**

*మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

రాష్ట్రంలో దివ్యాంగులకు నెలకు 6వేల పెన్షన్ ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ఎస్‌కె అహ్మద్‌ఖాన్ డిమాండ్ చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ అవరణంలో మంగళవారం ఇంచార్జి ఎంపిడిఓ మాతంగి రమేష్, రాష్ట్ర వికలాంగులు కొత్త వెంకన్నయాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ అహ్మద్‌ఖాన్‌లుకేక్‌కట్ చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల రాష్ట్ర నాయకులుకొత్త వెంకన్నయాదవ్‌తో కలిసి అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, వికలాంగులకుడ బుల్‌బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్లల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ దివ్యాంగులకు మేలు జరగడం లేదని,పెరుగుతున్న ధరలతో తమ జీవనం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6వేల పెన్షన్ అందజేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చింతల బాలకృష్ణ, రాచూరి సైదులు, బొడ్డు సైదులు, పోలేపల్లి సోమయ్య, సోమ మధు, వెంకన్న, రామారావు, ఎల్లయ్య, మహేష్,ఖలీంబాబా, ఎం.రవి, మహేష్, మదన్‌నాయక్, విష్ణువర్ధన్‌చారి, వజ్రగిరి విజయ్ తదితరులు పాల్గొన్నారు. బదిరుల అశ్రమ పాఠశాలలో..మిర్యాలగూడ మండలం అవంతీపురం ప్రభుత్వ బదిరుల అశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రపంచ దివ్యాంగుల దినోత్స వాన్నిమంగళవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం.నంద మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సౌకర్యాలు వినియోగించుకొనిదివ్యాంగులు చదువులో ముందు ఉండాలన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల ఈ కుబేర్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

*మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఈ కుబేర్ 4వేల కోట్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం 21వ సిపిఎం జిల్లా మహాసభకు హాజరైన అనంతరం నర్సి రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నుండి జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ, మెడికల్ రియంబర్స్ మెంట్, సరెండర్‌లీవ్స్, రిటైర్డ్ బెనిఫిట్స్ 4వేల కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలన్నారు. మోడల్‌స్కూల్ టీచర్ల జీతాలను 010 ద్వారాఅందించాలని, కేజిబివిలో పనిచేస్తున్న వారికి మినిమం బేసిక్ అమలు చేయాలని, గురుకుల పాఠశాలలో కాల నిర్ణయ



పట్టిక అమలు చేయాలన్నారు.విద్యా కమిషన్ జివోలో పేర్కొన్న ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి కేజి(ఇంగ్లీష్‌మీడియం) తరగతులనుప్రారంభించాలన్నారు. ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, స్కూల్‌అసిస్టెంట్లకు పధోన్నతులు కల్పించాలన్నారు. డిప్యూటి డిఇఓ, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలో పిఈటి పోస్టులను భర్తి చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాలపెండింగ్ బిల్లులు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల కోట్ల వరకు ఉన్నాయని, త్వరితగతిన అయా పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని, ఎమ్మెల్సీ నర్సి రెడ్డి డిమాండ్ చేశారు.




# దరఖాస్తుల అహ్వానం

**-ప్రత్యేకాధికారిణి పార్వతి**

*మిర్యాలగూడ,డిసెంబర్ 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పిజిసిఅర్‌టి(నర్సి ంగ్), పిఈటి పోస్టులకుఅతిధి ప్రాతిపదికన పనిచేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస ్తులను అహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి పార్వతి తెలిపారు.మంగళవారం స్థానికంగా అమె మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్స రంలో అయా విధులు నిర్వహించేందుకు అసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగాదరఖాస్తులను పాఠశాల వేళల్లో స్వయంగా సమర్పించాలన్నారు.

# యాదగిరీషుని హుండీ ఆదాయం లెక్కింపు

**ఈసారి ఐదు కోట్ల పైనే వివరాలు వెల్లడించిన**

**కార్యనిర్వాణా అధికారి భాస్కరరావు**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త*




: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీ ఆదాయాన్ని ని కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావు,ఆలయ వంశిక ధర్మకర్త నరసింహం మూర్తి పర్యవేక్షణలో ఆలయ అధికారులు మంగళవారం కొండ క్రింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో హుండీలను తెరిచి లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.... స్వామివారి ఆదాయం అక్షరాల ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల నలబై ఒక వేయిల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు వచ్చినట్లుగా తెలిపారు. అదేవిధంగా మిశ్రమ బంగారము రెండు వందల పదిహేను గ్రాములు, ,మిశ్రమవెండి ఏడు కిలోలు ఏడు వందల గ్రాములు వచ్చాయని తెలిపారు. అదేవిధంగా విదేశీ విదేశీ నాణేలు అమెరికా 1272 డాలర్లు,ఆస్ట్రేలియా 205 డాలర్లు,ఇంగ్లాండ్ 135పౌండ్స్,యూఏఈ 95 దిరమ్స్,నేపాల్ 5 రుపిస్ ,సౌదీఅరేబియన్ 22 రియల్,సింగపూర్ 34 డాలర్స్,కతర్ 18 రియల్,ఒమన్ 300 బైస,కెనడా 165 డాలర్స్,మలేసియా 87 రింగ్గిట్స్,కువైట్ 1 దినర్,న్యూజీలాండ్ 10 డాలర్స్ సమకూరాయని ఆలయ ఈవో భాస్కర రావు తెలిపారు.

# పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిది ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త :*

పేద ప్రజలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వుద్ఘాటించారు. ఇటీవల అనారోగ్యం పాలై చికిత్స పొందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా ఎనిమిది మండలాల్లో 161 చెక్కులను పంపిణీ చేశారు. ఈసారి సందర్భంగా భాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



# తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంత్ చారి చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిది

తుంగతుర్తి.డిసెంబర్ 3. ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం కోసం మలి విడత ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ నాయకుడు కాసోజు శ్రీకాంత్ చారి చేసిన బలిదానం ఆత్మ త్యాగం వెల కట్టలేనిదని మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోనిపార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు శ్రీకాంత చారి చేసిన బలిధానం రాష్ట్ర వ్యాపితంగా తెలంగాణ ఉద్యమం అగ్గి రగిలి పోరాటం ఉదృతమైందన్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తలవొగి రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని అన్నారు. దీంతో రాష్ట్రం ఏర్పాటు సాకారమైందన్నారు రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయక



ఆయన ఆత్మ త్యాగం బలిదానం చేశాడని అన్నారు రాబోయే తరాలు ఆయన చేసిన త్యాగం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్ పట్టణ అధ్యక్షులు.గోపగాని శ్రీనివాస్.చింతకుంట్ల మనోజ్ ఉప్పుల నాగమల్లు. కొండగడుపుల వెంకటేష్.. వెంకటేష్. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొని నివాళి అర్పించారు..

# సూర్యాపేట వార్త

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల వనరుల కేంద్రంలోని భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ మంగళవారం నాడు దివ్యాంగులు దినోత్సవం కార్యక్రమం వారి తల్లిదండ్రులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఐ శాంతయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వమిచ్చే సహాయ సహకారాలు తీసుకొని ప్రతి విద్యార్థి అన్ని విషయాలలో అభివృద్ధి చెందే విధంగా శ్రద్ధ తీసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఎస్ఎం మల్లేష్ దివ్యాంగులకు ప్లేట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఏ పూర్ణచందర్, ఐ. ఆర్. పి. వాణి, బిక్షపతి, రవీందర్, నరేష్, సత్యనారాయణ, సోమేశ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్నా భోజన పథకానికి నిధులు పెంచాలి

మోతె... డిసెంబర్ 3 ప్రభాతవార్త.

.ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నా భోజన పథకానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కనపల్లి వినయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం లో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద ,మధ్య తరగతి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందజేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని వారు అన్నారు. ఒక విద్యార్థికి రోజుకు 8 రూపాయల నిధులలో ఏ విధంగా అందజేస్తారని,విద్యార్థులకు సరైన పౌష్టికమైన ఆహారం అందించక



విద్యార్థులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. కావున మధ్యాహ్నా భోజన పథకానికి నిధులు పెంచి విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో మహేష్ ,రాకేష్, గణేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో పోలీసులు మంచి గుర్తింపు తెచ్చుకోవాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్.శ్రీను నాయక్

తుంగతుర్తి. డిసెంబర్ 3 . ప్రభాతవార్త

ప్రజలకు సేవ చేయడంలో పోలీసు ఉద్యోగం మంచి మార్గంగా ఉపయోగపడి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో తుంగతుర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని తుంగతుర్తి మద్దిరాల నూతనకల్లు పోలీస్ స్టేషన్లకు నియామకమైన పోలీస్ కానిస్టేబుల్ లకు తుంగతుర్తి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 16 మంది పురుషులు. 6 మంది మహిళలు మొత్తం 22 మంది నూతన కానిస్టేబుల్స్ లకుశుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు విధులు ఇతర ఉద్యోగాలతో చూస్తే ప్రత్యేకమైన వని ఒక లక్ష్యంతో పనిచేసి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు ఇచ్చారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. సమస్యలతో బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తారు అలాంటి వారికి ధైర్యం, భరోసా కల్పించాలని అన్నారు. మన ప్రవర్తన, మన విధుల వల్ల మన



తల్లిదండ్రులకు, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. క్రమశిక్షణ లేకుండా ప్రజలను ఇబ్బందులు పెడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. లక్ష్యంతో పనిచేసి అక్రమ రవాణాను, అసాంఘిక కార్యకలాపాలను నివారించాల్సిన బాధ్యత మీపై ఉన్నద నీ అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టడంలో, డ్రగ్స్ నివారించడంలో, సైబర్ మోసాలను నివారించడంలో, మహిళలకు రక్షణ కల్పించడంలో బాగా పని చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్, నూతనకల్ ఎస్ఐ మహేంద్రనాథ్, మద్దిరాల ఎస్ఐ వీరయ్య గార్లు, నూతన కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

తుంగతుర్తి.డిసెంబర్ 3 . ప్రభాతవార్త



దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అవయవ లోపాన్ని మరిచి స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో క్రమశిక్షణతో మెలగాలి

నాగారం డిసెంబర్ 3 ప్రభాతవార్త

పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణతో మెలగాలని సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగారం సర్కిల్ కార్యాలయంలో ఇటీవల శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లోకి చేరిన నూతన కానిస్టేబుల్ లకు సలహాలు సూచనలు ఇచ్చారు. పోలీస్ లు నిబద్ధత పనిచేసి డిపార్ట్మెంట్ గౌరవాన్ని కాపాడాలని ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా నాగారం సర్కిల్ పరిధిలోనీ పోలీస్ స్టేషన్ లలో విధుల్లో చేరుతున్న 20 మంది నూతన కానిస్టేబుల్స్ ను అభినందించారు. ఆయన వెంట ఎస్సై ఐలయ్య రైటర్ వీరన్న సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పాలనలోనే ప్రజల సుభిక్షంగా ఉన్నారు

నాగారం డిసెంబర్ 3ప్రభాతవార్త



క్ష్మాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిధిలోని నాగారం బంగ్లాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు పసుపులేటి వెంకట్ రెడ్డి పాశం యాదవ రెడ్డి పొదిలి నరేష్ కన్నెబోయిన అంజయ్య వంగూరి భిక్షం బొజ్జ బిక్షం గంట మహేందర్ వంగూరి నాగార్జున నాతి మహేష్ మల్లేపాక యాకయ్య మామిడి నాగయ్య వెంకన్న సురేష్ నరేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ లో దుప్పట్లు పంపిణీ

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో మంగళవారము హైదరాబాద్ వనస్థలిపురం కి చెందిన మహమ్మద్ అబిద్ అలీ సౌజన్యంతో సుమారు రూ .25వేల విలువ గల 75 దుప్పట్లను విద్యార్థినులకు మండల తహసిల్దార్ మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. కాక ఇటీవల హాస్టల్లో తహసిల్దార్ మహేందర్ రెడ్డి తనిఖీ చేసిన నేపథ్యంలో విద్యార్థులకు సరిగా దుప్పట్లు లేకపోవడంతో ఈ విషయం తెలుసుకొని దాత సహాయంతో నేడు విద్యార్థులందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు .వీరితోపాటు డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు , ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి ,హాస్టల్ వార్డెన్ చంద్రకళ ఉన్నారు.



## గురుకులాల్లో వసతులు మెరుగు పర్చాలి

ఆలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో వసతులు మెరుగు పర్చాలని భారాస నాయకుడు, సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. భారాస విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ చేపట్టిన గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలేరులోని సాంఘిక సంక్షేమ, మైనార్టీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి సందర్శించారు. భారాస ప్రభుత్వ పాలనలో గురుకులాలు నిబద్ధతతో పనిచేశాయని, కాంగ్రెస్ పాలనలో పట్టింపు కరువైందన్నారు. గురుకులాల్లోని విద్యార్థుల సంక్షేమం గాలిలో దీపంలా మారుతోందన్నారు. ఓవైపు కలుషిత ఆహారంతో గురుకులాల విద్యార్థులు మృతిచెందుతున్న క్రమంలో సమస్య పరిష్కరపట్ల దృష్టిసారించకుండా ప్రజాపాలన పేరిట విజయోత్సవాలను



జరుపుకోవడం సరైంది కాదన్నారు. పేద పిల్లలకు దేవాలయాల్లాంటి గురుకులాల్లో వసతులు, సమస్యలు, బోధన తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలన చేయడాని మాత్రమే గురుకుల బాటను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వీ జిల్లాధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు, ఈడిగ అంజనేయులు, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, అంజన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి

తుర్కపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలంలో అత్యధికంగా దివ్యాంగుల కూలీలకు జాతీయ ఉపాధి హామీ పథకంలో పని దినాలు కల్పించి నందుకు గాను జేతురామ్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. జేతురామ్ తండా ఫీల్డ్ అసిస్టెంట్ సుజాతను, అత్యధిక పని దినాలు చేసిన చిన్న లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ దివ్యాంగ కూలి పులిగిల్ల జ్యోతిలను ఆయనతోపాటు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్, జెడ్పి సీఈవో శోభారాణి, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ క్రీడలకు ఆలేరు విద్యార్థి పార్థసారథి ఎంపిక

ఆలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త

నవంబర్ 29 నుండి డిసెంబర్1 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ లో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ బాలుల 14 సంవత్సరాల రాష్ట్ర పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కు చెందిన విద్యార్థి శనిగరం పార్థసారథి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు.జనవరి 1 నుండి 7వ తేదీ వరకు మధ్యప్రదేశ్లో జరుగు అ ఖిలభారత పాఠశాలల సమైక్య క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్నారు. మంగళవారం పార్థసారథిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు



ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ పార్థసారథి కి మంచి భవిష్యత్తు ఉందని మంచిగా చదివి అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య దూడల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్లకు 18 వేల వేతనం ఇవ్వాలి

తుర్కపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ఆశా వర్కర్లకు 18 వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆషా డే సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా కు వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షులు బాలమణి, ఆశ వర్కర్లు వరలక్ష్మి, వరమ్మ, వనజ, సంతోష, లతా, స్వరూప, మాధవి ,మంగ్య ,లక్ష్మి ,కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

# అంగవైకల్యం లక్ష్యయసాధనకు అడ్డు కాదు

రాజాపేట డిసెంబర్ 3 ప్రభాతవార్త.

వైకల్యం అనేది అడ్డు కాదని దివ్యాంగులను కూడా సాధారణ పిల్లలేనని ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాజాపేట లోని భవిత సెంటర్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై సెంటర్లో నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ వైకల్యం అనేది అడ్డు కాదు ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభ ఉంటాయని పేర్కొన్నారు. రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత మాట్లాడుతూ పేరెంట్స్ నిరుత్సాహ పడవద్దని మానసిక ధైర్యం అందజేశారు. ప్రతి ఒక్కరిలో చదువుకొనుటకు నైపుణ్యాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ నిర్వాహకురాలు ఐఆర్పి సంధ్యారాణి, మండల ఎంఆర్పి



సిబ్బంది, రాజాపేట ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భోజనాన్ని గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ అందజేసి పిల్లలకి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెబుతూ గౌటే లక్ష్మన్ ను చేనేత శాలువాతో సత్కరించారు. కార్యక్రమం విజయ వంతం పట్ల సంధ్యారాణి కృతజ్ఞతలు చెప్పారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు



మోటకొండూర్ ప్రభుత్వ వార్త డిసెంబర్ 3మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది 45 మందికి, ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ ఎస్ చంద్రశేఖర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజపేటలో సహకార బ్యాంకు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.


రాజాపేట డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ సభ్యులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగగా కార్యక్రమానికి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, డైరెక్టర్స్ గొంగిడి మహేందర్ రెడ్డి, గుడిపాటి సైదులు , పాశం సంపత్ రెడ్డి , అందెం లింగం యాదవ్ , మొగిలి పాక రామచంద్రయ్య , నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్ , భువనగిరి యాదాద్రి జిల్లా డిసిఓ నామ శ్రీధర్ , ఎన్ డి సి సి బ్యాంకు జిఎం రవికాంత్ రెడ్డి , డీజీఎం కురువా నాయక్ , ఏజీఎం ఉదయ్ శ్రీ , బ్యాంకు మేనేజర్ అలీ షేర్ బ్యాంకు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీలు నెరవేర్చాలి

రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికల వేళ 100 రోజుల్లో 6 గ్యారంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదేళ్ల పదవీ కాలంలో మేనిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ఏడాది పాలనను పూర్తిచేసుకున్న సందర్భగా ప్రజలను విజయోత్సవాల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటిలను 400 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ బిజెపి నిర్వహించింది. పార్టీ జెండా ఊపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ప్రారంభించగా అతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర,బిజెపి సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, కాయితి బాల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి, మార్క శివకుమార్, జిల్లా, మండల నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటకు సాగునీరు అందించాలని ప్రభుత్వ విప్కు వినతి.

రాజపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులకు కాలువల ద్వారా నీరు అందించి రైతులకు సాగునీటిని అందించాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్యలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించినట్లు వారు చెప్పారు ఈ కార్యక్రమంలో గౌటె లక్ష్మణ్, అంకతి బాలయ్య, పెద్దోల ప్రభాకర్, రంగల్ల శ్రీనివాసులు, గొలనుకొండ బుచ్చినర్సు ,ఎర్ర గోకుల కిష్టయ్య, మేడిశెట్టి సురేష్, అంకతి రమేష్, రైతులు తదితరులున్నారు

# ప్రజా రక్షణే పోలీస్ బాధ్యత

## - సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త*

ప్రజా రక్షణే పోలీస్‌ల బాధ్యత అని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టనున్న పోలీస్ కానిస్టేబుళ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందికి ప్రజలతో సత్సంబంధాలు ఉండటంతోపాటు నూతన టెక్నాలజీని అవగాహన చేసుకొని నేర నియంత్రణలో, శాంతి భద్రతల్లో బాధ్యతలు నిర వ్ర్తించాలని కోరారు. ప్రతి కానిస్టేబుల్‌వారికి ఇచ్చిన పోస్టింగ్‌ల పోలీస్‌స్టేషన్లలో సక్రమంగా పని చేసి స్టేషన్‌కు, పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో




హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య, గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్, మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, పాలకీడు ఎస్ఐ లక్ష్మినర్సయ్య, ఏఎస్ఐలు బలరాంరెడ్డి, ఏఆర్ ఎస్ఐ రమేష్, హెచ్‌సిలు శ్రీనివాసరెడ్డి, రఫీయుద్దీన్, పిసిలు నాగేశ్వరరావు, వెంకన్న, శంభయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, కాశయ్య, గబ్రునాయక్, చలపతిరెడ్డి, లక్ష్మినారాయణ, నూతనంగా ఉద్యోగంలో చేరిన కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## - మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ పాలకవర్గం సహకారంతో పారిశుద్ధ్యంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ హుజూర్‌నగర్ పట్టణాభివృద్ధికి కృషి




చేస్తున్నామన్నా రు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి పాలకవర్గం నేతలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, వైద్యులు శ్రీప్రియ, అష్రఫ్, కౌన్సిలర్లు వెల్దండ సరిత వీరారెడ్డి, రాజునాయక్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, గంగరాజు, జక్కుల వీరయ్య, బొ ల్లెద్దు ధనమ్మ, సౌజన్య, కొమ్ము శ్రీను, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షం పై అవగాహన కల్పించడం అభినందనీయం

*నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త*

విద్యార్థి దశ నుండే శ్రీ చైతన్య పాఠశాల అంతరిక్షం పై అవగాహన కల్పించడం అభినందనీయమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డిలు అన్నారు, మంగళవారం నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాల అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే నాసా కాంటెస్ట్ లో భాగంగా20242025 సంవత్సరానికి విద్యార్థులను గ్రూపులుగా విభజించి మున్సిపల్ కార్యాలయంలో నాసాకిట్లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక అంశాలను బోధించడం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకుదోహదపడుతుందన్నారు, పాఠశాల ప్రిన్సిపల్ దేవర శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పంపిణీ చేసిన



నాసా కిట్ల ద్వారా విద్యార్థులు పూర్తిచేసిన ప్రాజెక్టులను అమెరికాలోని నాసా సంస్థకు పంపిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, కొదమ గుండ్ల సరిత, శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్ రావు, ఆర్ ఐ సుజిత, కోఆర్డినేటర్లు నాగేందర్, నాగేశ్వరరావు, డీన్ విజయ్ కృష్ణ, ప్రాజెక్టు ఇన్ చార్జి వీరస్వామి, మురారిశెట్టి రమేష్, సిపిఎం పార్టీ నాయకులు కొదమగుండ్ల నగేష్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రజకుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

*నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త*

రజకుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలంగాణ రజక సేవా సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్రరాజు లక్ష్మయ్య అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్లలో రజక సేవ సంఘం మండల కమిటీకి నియామక పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రజకులకు అందే విధంగా చర్యలు తీసుకుంటూ వివక్షకు గురవుతున్న రజకులను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు, అనంతరం మండల అధ్యక్షుడు పగిడిమర్రి అచ్చయ్య, ప్రధాన



కార్యదర్శి చిలక రాజుసతీష్, ఉపాధ్యక్షుడు కొమ్రరాజు శ్రీనివాస్, కోశాధికారి చిలక రాజు జానయ్యలకు నియామక పత్రాన్ని అందజేశారు,

# అంతరిక్షం పై అవగాహన కల్పించడం అభినందనీయం

*నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త*

విద్యార్థి దశ నుండే శ్రీ చైతన్య పాఠశాల అంతరిక్షం పై అవగాహన కల్పించడం అభినందనీయమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డిలు అన్నారు, మంగళవారం నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాల అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే నాసా కాంటెస్ట్ లో భాగంగా20242025 సంవత్సరానికి విద్యార్థులను గ్రూపులుగా విభజించి మున్సిపల్ కార్యాలయంలో నాసాకిట్లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక అంశాలను బోధించడం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకుదోహదపడుతుందన్నారు, పాఠశాల ప్రిన్సిపల్ దేవర శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పంపిణీ చేసిన నాసా కిట్ల ద్వారా విద్యార్థులు పూర్తిచేసిన ప్రాజెక్టులను అమెరికాలోని నాసా సంస్థకు పంపిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగ



నాగయ్య, కొదమ గుండ్ల సరిత, శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్ రావు, ఆర్ ఐ సుజిత, కోఆర్డినేటర్లు నాగేందర్, నాగేశ్వరరావు, డీన్ విజయ్ కృష్ణ, ప్రాజెక్టు ఇన్ చార్జి వీరస్వామి, మురారిశెట్టి రమేష్, సిపిఎం పార్టీ నాయకులు కొదమగుండ్ల నగేష్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

# అంగ వైకల్య విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## - ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి

*మేళ్లచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త*

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమాలు, వికలాంగ విద్యార్థులకు అందజేసిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ అంగ వైకల్యం విద్యార్థులు శ్రద్ధగా పట్టుదలగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించిందని, అట్టి అవకాశాలను , ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని పట్టుదలగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని కోరారు. ముఖ్యంగా అంగ వైకల్యంగల విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, అందరు విద్యార్థుల్లో కలిసి పోవాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అ ంగ వైకల ్యం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి చదువుల పట్ల ప్రోత్సహించాలని కోరారు. బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నర్సింహారావు, సైది రెడ్డి, నాగేశ్వరరావు, ఓరుగంటి వాసవి, ఉపేందర్, జాన్‌మియా, అనసూర్య, అర్వపల్లి, రామారావుతోపాటు స్కూల్ కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మున్సిపల్ కేంద్రంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి ఆధ వ్ర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో పారిశుద్ధ సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నాయక్, కౌన్సిలర్లు భోగభానుమతి, ఎంఈఓ ప్రభాకర్, ప్రభుత్వ వైద్యాధికారి శ్రీవాణి, ఏవో శైలజ, సీనియర్ అసిస్టెంట్ పి ఆదిత్య, ఈ రవికుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎస్డి కయ్యూం, మరియు వార్డ్ అధికారులు మున్సిపల్ సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాక

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా చేనేత మరియు జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో గురువారం రోజున ఉదయం 10 గంటలకు నేతాజీ చౌరస్తా నుండి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు మరియు టై అండ్ డై వాక్ నిర్వహించి తదుపరి తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రగతి నివేదిక మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ తెలియజేయడం జరిగింది.



## ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే సహించేది లేదు

*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని మాలలు చూస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం ఎమ్మార్పీఎస్ మంల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మాలలు ఎన్ని కుట్రలు చేసినా వివేక్ వెంకటస్వామి లాంటి వాళ్లు ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేసి సభలను నిర్వహించినా వర్గీకరణ ఆగదన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ కాలం మాదిగ, మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయంపై ధర్మబద్దమైన వాటా కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. మందకృష్ణ మాదిగను విమరి ్శంచే స్థాయి మాల నాయకులకు లేదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్,



ఊదరి వెంకటేష్ మహాజన్, అల్మాసిపేట కృష్ణయ్య, బక్క శ్రీనాధ్, గుడ్డేటి యాదయ్య, బండమీది మల్లేశం, బద్రి లింగయ్య, ఊదరి శా ్యంసుందర్, ఆరట్లు లింగస్వామి, కట్టెల లింగస్వామి, తూర్పుంటి రవి, సుక్క అర్జున్, ఊదరి నర్సింహా, బొమ్మ మల్లేశం, బోదుల నరేష్, ఎర్ర పెంటయ్య, గ్యార సుధాకర్, ఎర్ర శంకర్, బోయ గణేష్, సి.శ్రీనివాస్, బద్రి బాలరాజు తదితరులున్నారు.

## ట్రిపుల్ఆర్ దక్షిణ భాగంలో మాదిరిగానే ఉత్తర భాగంలో భూ సేకరణ చేపట్టాలి

*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*

ట్రిపుల్ ఆర్ దక్షిణ భారంలో భూ సేకరణ అలైన్‌మెంట్‌ని ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కి.మీల వరకు తీసుకుంటున్నాని, కానీ ఉత్తర భాగంలో మాత్రం ఔటర్ నుంచి కేవలం 28 కి.మీలు తీసుకోవడం సరికాదని, దక్షణ భాగంలో మాదిరిగానే భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ఆర్ భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న భూ నిర్వాసితులకు 80 శాతం రైతుల నుండి అంగీకార పత్రం తీసుకోవాలి. భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్, ఆర్డిఓ, తహశీల్దార్‌లు రైతులతో సంప్రదించి న్యాయం చేయాల్సింది పోయి రైతుకలు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. మూడు పంటలు పండే పచ్చని పొలాలు, మున్సిపాలిటీలో హెచ్‌ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్లకు బహిరంగ మార్కెట్



విలువ పరిహారం చెల్లించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న సిఐ మన్మదకుమార్, ఎస్ఐ యాదగిరి తన పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న రైతులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాల వెంకటేశం, దబ్బటి రాములు, చీరిక సంజీవరెడి , ట్రిపుల్ ఆర్‌లో ప్లాట్లు కోల్పోతున్న యజమానులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్దాసు శ్రీను-వాని దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్బంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా సోమవారం కంచర్లకుంట్ల వెంకట్‌రెడ్డి-రమాదేవి, కుమారుడు రాంరెడ్డి, మౌనల దంపతులు 26వ మెట్టు వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం



అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని వ , ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*



భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్‌టియుసి నిరంతరం పాటుపడుతుందని ఆ సంఘం జాతీయ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎర్రగాని నాగన్యగౌడ్ అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో సోమవారం జరిగిన ఐఎన్‌టియుసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రంతంలోని భవన నిర్మాణ రంగ కార్మికులను సంఘటితం చేసి వారి సమస్యలను పరిష్కరించేలా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి భవన నిర్మాణ రంగ కార్మికులచే సభ్యత్వం నమోదను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం, నియోజవకర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, చామకూర రాజయ్య, లగ్గోని వెంకటేశం, చామట్ల శ్రీనివాస్, చెక్క నర్సింహా తదితరులున్నారు.

## డ్రైనేజి కాలువను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి

### మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ సర్వీసు రోడ్డులో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం పట్టణంలో నిర్మిస్తున్న డ్రైనేజి కాలువ పనులను హైవే అథారిటీ బీమెన్స్ చౌదరి, ప్రాజెక్టు మేనేజర్ సంజీవలతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులను చేపట్టాలన్నారు. నాగులకుంట సుందరీకరణ పనులను పర్యవేక్షించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింమారెడ్డి, ఇరిగేషన్ డిఇ రాజవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బండమీది మల్లేశం, మొగుదాల రమేష్‌గౌడ , వీరమల్ల సత్తయ్యగౌడ్ తదితరులున్నారు

## ఆంజనేయస్వామి కి పంచామృతాభిషేక పూజలు

*హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 03, ప్రభాతవార్త*

: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో క్షేత్ర పాలకుడైన ఆంజనేయ స్వామి వారికి మంగళవారం ఆలయ అర్చకులు హరీష్ చార్యులు పంచామృతా భిషేకం,108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరం, పానకం, వడపప్పు,పండ్లు , నారికేళం, పులిహోర వడమాల ప్రసాద నివేదనలతో , పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు, కృష్ణప్రసాద్,అంజయ్య, నరసింహారావు, హనుమంతరావు , కవిత, ఆలయ ఈవో లక్ష్మణ్ రావు, జనిగల శ్రీనివాస్ గౌడ్, యరగాని పూర్ణ, వెంకటేశ్వర్లు ,వీరస్వామి,లక్ష్మి, అనసూర్యమ్మ, అరుణమ్మ, ఆలయ సిబ్బంది

## బయో డిజిల్ కాలుష్యాన్ని అరికట్టాలని పరిశ్రమ యాజమాన్యంకు వినతి

*సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 2 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలోని బయో డిజిల్ పరిశ్రమ మూలంగా ఈ ప్రాంత ప్రజలు దుర్వాసన, వాంతులు, విరోచనాలు, దగ్గు తదితర వింత రోగాలకు గురౌతున్నారని, తక్షణం కాలుష్యంను అరికట్టాలని కోరుతూ నారాయణపురం పట్టణ సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశ్రమ యజమానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఏడాది పరి శ్రమ నుంచి కాలుష్యం వస్తుందని, కాలుష్యాన్ని తగ్గించి పరిశ్రమను కొనసాగించాలని కోరామన్నారు. కానీ అందుకు చర్యలు తీసుకోకపోవడంతో పాటు కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. వెంటనే ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, సూరపల్లి జనార్ధన్, గడ్డం యాదగిరి, రమేష్, యాదయ్య తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన తోర్పునూరి రాములు ఇటీవల మృతి చెందాడు. ఈ విషయంపై నాటి పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాములు మృతికి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి సానుభూతి, సంతాపం తెలిపారు. తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.72 వేల నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల దశరథ, పోలోజు శ్రీనివాస్‌చారి, పోలోజు రాజు, పంతంగి సోమరాజు, బొల్లోజు విశ్వనాధాచారి, కట్ట కృష్ణ, పల్చం రవి, ఎరుకల రమేష్, చింతకింది పాపయ్య, నరేష్, రమేష్, నామని నర్సింహా, వెంకటేశం, విజయ్, ఎండి.లాయక్ అలీ, ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, సింగిరికొండ శ్రీను, ఎండి.బర్వాన్, ఎం.వెంకటేశం, బడుగు సంతోష , గోశిక రవి, చింతల సాయిలు, జహాంగీర్ బాబా, దోర్నాల శ్రీరాములు తదితరులున్నారు.

## బస్ డిపో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

***మోత్కూర్ డిసెంబర్ 3 ప్రభాతవార్త.***

మోత్కూరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల



అయిలయ్య కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మోత్కూరు లో బస్ డిపో లేజాపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన రవాణా మార్గాలు తమ తదువులను పదోతరగతి వరకు చదివి అర్ధతరంగా ముగిస్తున్నా రన్నారు. గతంలో తాలూకా కొనసాగిన మోత్కూరు మండలం పేరు గొప్ప ఊరుదిబ్బ అన్నట్లుగా ఉందన్నారు. ఇక్కడ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరు తో పాటు ఆత్మకూరు (ఎం) గుండాల, అడ్డగూడూరు, నార్కట్ పల్లి, దేవరుప్పుల, తిరుమలగిరి మండలాలకు మంచి సౌకర్యం ఉంటుందని విప్ అయిలయ్య దృష్టికి తీసుక పోగా ఆయన సానుకూలంగా స్పందించి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, నాయకులు అర్ధ ప్రతాప్ రెడ్డి, దామారోజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 06 పథకాలు 66 మోసాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

***ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 03 ప్రభాతవార్త:***

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి.కృష్ణ అన్నారు. భారతీయ



జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని తుక్కాపురం , కూరెల్ల , కప్రాయపల్లి గ్రామాలలో బైక్ ర్యాలీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకున్న 06 గ్యారంటీలు, 66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నారు. ఆత్మకూరు మండలానికి బునాదిగాని కాలువను గత పాలకులు ,నేటి పాలకులు పూర్తి చెయ్యడంలో విఫలమయ్యారు. వచ్చే ఎన్నికల్లో స్థానికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి బిజెపికి పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు గజరాజ్ .కాశినాద్ ,బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి. ఇంద్రారెడ్డి, బొట్టు. అబ్బయ్య, బొట్టు. కిష్టయ్య, దయ్యాలా. కుమారస్వామి, బండారు. సత్తనారాయణ , నాగం. సతీరెడ్డి, సై రెడ్డి. చంద్రారెడ్డి , పైళ్ళ. ప్రశాంత్, మేడి. సాగర్ , సుదగాని. శ్రీహరి, లోడి. వెంకటేష్ ,బూడిద. నరసింహ, కోల. ప్రవీణ్ ,యాస. వెంకటరెడ్డి ,సాయి ,మధు ,పవన్ పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ లో అరుదైన శస్త్ర చికి త్స

***బీబీనగర్ డిసెంబర్ 3, ప్రభాతవార్త:***

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం అరుదైన శాస్త్ర చికిత్సను నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా, డీన్ అకాడమిక్స్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరెంటెంట్ అభిషేక్ అరోరా ఆధ్వర్యంలో ప్రసూతి స్త్రీ జననేంద్రియ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఎండోస్కోపింక్, బయో కోఫ్యోస్టిరోసా, బయోకోఫ్యోస్టియోమ్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓబీజీ విభాగం లో ఎయిమ్స్ బీబీనగర్ ఒక కొత్త మైలురాయిని చేరుకోవడంలో సహకరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియాకు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

***గుండాల డిసెంబర్ 3 ప్రభాత వార్త :***

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే అసాధ్యమాన్ని సుసాధ్యం చేయవచ్చునని మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ గుండాల భవిత కేంద్రంలో



మంగళవారము ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ హాజరై మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే గాని మనస్సుకు కాదన్నారు, దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బందెల స్వప్న లత, సి ఆర్ పి దేవనబోయిన లింగయ్య, ఐఇఆర్పి కుందారపు సత్యం, ఎం గంగాభవాని, స్పెషల్ ఎడ్యుకేటెడ్ టీచర్ ఎన్. సుచరిత, ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్, ఎం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి

***భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త :***

ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమము లో భాగంగా మంగళవారం పట్టణ పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్ష లునిర్వహించారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమము లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఆధ్యర్యంలో పట్టణ కేంద్రములోని మునిసిపాలిటి పరిధిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పట్టణ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సల్ప కాలిక రోగాలకు సత్వర చికిత్సను అందించి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సిబ్బందికి మైరుగైన చికిత్స నిమిత్తము పెద్ద ఆసుపత్రులకి రిఫర్ చేశారని, ఈ వైద్య శిబిరాల ద్వారా 1171 మంది పారిశుధ్య కార్మికులకి వైద్య పరీక్షలు నిర్వాహించి 995 మంది. పారిశుధ్య కార్మికులకి వివిధ వ్యాధులకి చికిత్స అందించినట్లు 10 మంది పారిశుధ్య కార్మికులను మెరుగైన చికిత్స కొరకు పెద్ద ఆసుపత్రులకి వెళ్లాలని సూచించినట్లు మున్సిపల్ కమిషనర్ రామానుజల రెడ్డి తెలిపారు.



## వ్యాపార రంగంలో మహిళలు రాణించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

***భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త:***

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా భువనగిరి పట్టణములోని జిల్లా కోర్టు భవనముల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి




క్యాంటీన్ ను మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగాలలో రాణించడానికి మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్ మరియు న్యాయవాదులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సేవలతోనే పోలీసులకు గుర్తింపు

***. ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 03 ప్రభాతవార్త:***

ప్రజలకు అందించే సేవలతోనే పోలీసులకు కీర్తి , ప్రతిష్టలు పెరుగుతాయని ఎస్సై కృష్ణయ్య అన్నారు. ఇటీవలే పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్ కు కేటాయించబడిన 05 మంది కానిస్టేబుళ్లల తో ఎస్సై కృష్ణయ్య మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమన్నారు. ప్రజలకు మంచి చేయడం ద్వారా పోలీస్ శాఖపై గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. కొత్తగా విధులకు శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన 05 మంది కానిస్టేబులు కె.సాయి కృష్ణ , ఎం.శరత్ బాబు బి.రవితేజ ,.ఎస్ లోకేష్ , కె. విజయ్ కుమార్ పిసిలుగా పోలీస్ స్టేషన్ లో రిపోర్టు చేసి విధులకు హాజరయ్యారు.

## దివ్యాంగులు కూడా అందరిలా విద్యా ఫలాలు పొందాలి.

***వలిగొండ డిసెంబర్ 03 ప్రభాతవార్త:***

దివ్యాంగ పిల్లలు కూడా అందరి పిల్లల మాదిరిగా విద్యాపలాలు పొంది చక్కని విద్యాబుద్ధులు పొందాలని జిల్లా కోఆర్డినేటర్ పెసరు. లింగారెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వలిగొండ పట్టణంలో మండల విద్యాధికారి సుంకోజు. భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల విద్య అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ।నిళిశిన్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. మండల విద్యాధికారి భాస్కర్



మాట్లాడుతూ విద్య కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పరచడానికి కృషి చేస్తానని అన్నారు. ముందు ముందు విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను మెరుగుపరిచి విద్యార్థులకు చక్కని భవిష్యత్తు కలిగేలా ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు శారద, ।నిళిశి ఉపాధ్యాయులు సుజాత, కమల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## గురుకులలో వృక్షశాస్త్రం బోధనకు దరఖాస్తు స్వీకరణ

***అడ్డగూడూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:***

మండలంలోని బాలికల గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాలలో వృక్షశాస్త్రం అతిథి ప్రాతిపదికన బోధించేందుకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజినా చౌదరి మంగళవారం పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. ఎమ్మెస్సీ బోటనీ, బీఈడీ అర్హత, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు తెలిపారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి ,డిసెంబర్ 3 ప్రభాతవార్త :*

ప్రభుత్వం దివ్యాంగులకు హక్కులను కల్పించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని భువనగిరి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లాసంక్షేమ అధికారి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు పలు ప్రాంతాల నుండి ఇక్కడకు రావడం గొప్ప విషయం అన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.డిసెంబర్ ఒకటి నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. హాస్టల్ చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అర్హులైన దివ్యాంగులకు ట్రై సైకిల్, హియరింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో ఉన్న దివ్యంగులకు వారి వారి వైకల్యంబట్టి పరికరాల అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల కోసం త్వరలో ప్రత్యేకంగా ఒక్క సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు శారీరక లోపమే గాని మానసికంగా మంచి వారన్నారు.దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. దివ్యాంగుల కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ర్యాంప్ లు కట్టించడం జరిగిందన్నారు. అర్హులైన దివ్యాంగుల కోసం ట్రై సైకిల్, బ్యాటరీ సైకిల్ ను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం కింద వారి సామర్థ్యాన్ని బట్టి జాబ్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో జిల్లాలో కృత్రిమ అవయవాల కోసం ప్రత్యేకమైన క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు ద్వారా వారి వారి వైకల్యం ను బట్టి పరికరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులందరూ తమ తమ ప్రతిభతో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. దివ్యాంగులు శరీర లోపమే గాని మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారు అన్నారు. దివ్యాంగులు మన దేశం నుండి స్వర్ణ పథకాలు కూడా సాధించారన్నారు. దివ్యాంగులకు నవంబర్ 23 న ఆటల పోటీలు నిర్వహించగా.గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా దివ్యంగా కమిటీ మెంబర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సిడిపిఓలు, ఏపీఎంలు, దివ్యాంగుల అసోసియేషన్స్ వారు.జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# పేదకుటుంబాలకు ఖరీదైన వైద్యం అందిస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల ప్రజలకు మరింత నాణ్యమైన, ఖరీదైన వైద్య సేవలను ఎల్ ఓ సి ద్వారా ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాల్లో మూడవరోజు మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణ లక్ష్మిని, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, అత్యవసర వైద్య చికిత్సకు అవసరమైన సహాయం అందించడంలో ముందుందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిధులను కూడా అవినీతి చేశారన్నారు. పేదల పేరిట మెడికల్ బిల్లులు సృష్టించి నిధులు కాజేశారని ఈ దందా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసిందని తెలిపారు. మధ్యవర్తుల దళారుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తులు ఆన్ లైన్ లోకి తెచ్చింది అన్నారు. హాస్పిటల్ వెరిఫికేషన్ కఠినంగా చేసి దొంగ బిల్లులకు అడ్డుకట్ట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలి చెలిమే శ్యామ్, మాజీ ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్ గోలి నరేందర్ రెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మల్ల గారి శ్రీనివాస్ గుప్తా బండారు ఆగమయ్య గౌడ్, టం టం లక్ష్మయ్య, దూడల మధు గౌడ్, నిఖిల్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, పంజాల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రయోజనాలను ప్రజలు వినియోగించుకోవాలి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త :*

ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని రావి భద్రారెడ్డి గార్డెన్ లో పలు సంఘాల, పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత కంటి, వైద్య పరీక్షలు నిర్వహించి 208 మంది పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ, పి పి ఈ కిట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, పదిమంది పారిశుద్ధ్య కార్మికులకు, పలు ఇతర వృత్తులకు చెందిన ఉత్తమ ప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భద్రత నిమిత్తం పట్టణంలో సిసి కెమెరాల ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా జడ్జి జయరాజు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రాష్ట్ర మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్థి, కౌన్సిలర్లు, అధికారులు, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుల నృత్య నాటక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్.

*సూర్యాపేట డిసెంబర్ 03 ప్రభాతవార్త:*

కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాకారుల నృత్య నాటక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, , సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ,నేరేడుచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ ప్రకాష్ బాబు, హుజూర్నగర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోతి సంపత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రంగారావు జిల్లా అదనపు



కలెక్టర్ పి . రాంబాబు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చక్కగా వివరించారని ,కళాకారులు చేసిన ప్రదర్శన నా తెలంగాణ నృత్య రూపకం, ప్రజా పాలన నాటకం, అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ జాతీయ గీతం అందరిని ఆకట్టుకుందని తెలిపారు. కళా ప్రదర్శనలు ద్వారా సామాజిక సందేశాలు ప్రజల హృదయాలకు చేరేలా చేశారని కలెక్టర్ అన్నారు. నవంబర్ 24 హుజూర్నగర్ లో చేసిన కార్యక్రమంలో శ్రీమతి అలేఖ్య బృందం, అలాగే ఈరోజు ప్రదర్శించిన అంతడుపుల నాగరాజు బృందం చేసిన ప్రదర్శన చాలా బాగుందని, ప్రదర్శనల ద్వారా నాటకాల ద్వారా చేసే ప్రభుత్వ పథకాలకు ప్రచారం ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని కళాకారుల ప్రదర్శనలు చాలా బాగున్నాయి అని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం టీం లీడర్ అంతడుపుల నాగరాజు ను కలెక్టర్ తేజస్ సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ అన్నపూర్ణ నేరేడుచర్ల చైర్పర్సన్ ప్రకాష్ బాబు హుజూర్నగర్ వైస్ చైర్పర్సన్ కోతి సంపత్ రెడ్డి.ఈ కార్యక్రమం విజయవంతం ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ తేజస్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,డిపిఆర్ఓ ఏ రమేష్ కుమార్ డి ఏ ఈ ఓ మల్లేశం ,డిటిడిఓ శంకర్ ,డిఇఓ అశోక్ ,డివైస్ ఓ జి రామచంద్రరావు ,డిఎస్ఓ రాజేశ్వర్, డిఎంహెచ్వో కోటాచలం, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డిస్ట్రిక్ట్ వెటర్నరీ ఆఫీసర్ డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి భవనం ప్రారంభం కలేనా

## ..నిధుల లేమితో అసంపూర్తి నిర్మాణం

## ...ఏండ్లు గడుస్తున్నా పట్టింపు లేకపాయే

## ...ఎమ్మెల్యేపైనే గంపెడు ఆశలు

*మునుగోడు,3డిసెంబర్,ప్రభాతవార్త:*

స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల కోసం మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన స్త్రీ శక్తి భవనానికి గ్రహణం పట్టింది.ప్రారంభం కలగానే మారింది. ఎస్హెచ్జి, ఈజిఎస్ కార్యకలాపాలకు సంబందించిన సమావేశాలకు వేదికగా ఈ భవనాన్ని నిర్మించుకున్నారు. గత ప్రభుత్వం 25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా, అధికారుల నిర్లక్ష్యమో, కాంట్రాక్టు లోపమో తెలియదుకానీ , నిర్మాణం పూర్తికాకముందే శిథిల దశకు చేరుకుంది.నాటి నుంచి ఇప్పటివరకూ ఈ నూతన భవనం నిర్లక్ష్యం నీడలో మరుగునపడింది.చుట్టూ తుప్పలు పేరుకుపోయి భవనం కనిపించకుండా పోతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.లక్షల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన ఈ భవనం ప్రారంభానికి కూడా నోచుకోలేదు.చివరికి ఆ భవనానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం కూడా కనిపించకుండా పోయింది. మండలంలో భవన నిర్మాణం జరుగుతుందని మహిళలు ఒకవైపు సంతోషం వ్యక్తం చేసినా, ఏళ్లు గడుస్తున్నా భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో దాదాపు 12వేల మంది మహిళా సంఘాల సభ్యుల ఆశలు ఆవిరిగా మారింది.మహిళలు నూతన భవనంలో అడుగు పెట్టకముందే శిథిలావస్థకు చేరడం కాంట్రాక్టర్ యొక్క పనితనానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.భవనానికి అధికారులు తలుపులు, కిటికీలు అమర్చకపోవడం ,భవనం వినియోగంలో లేకపోవడంతో దర్వాజా, కిటికీలు చెదలు పట్టి పాడై పోతున్నాయి..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసింది.మహిళ సాధికారత ,అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ వస్తుందని మండలంలోని అసంపూర్తి స్త్రీ శక్తి భవనానికి కావలసిన నిధులు మంజూరు చేయించి ప్రారంభించాలని మండల మహిళా సమాఖ్య మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిపైన గంపెడు ఆశలు పెట్టుకొని ఉన్నారు.

# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ చిత్రపటానికి నివాళి

సూర్యాపేట డిసెంబర్ 03 ప్రభాతవార్త

:ఇటీవల కాలంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ కు సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం నాడు జిల్లా సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మం భిక్షం భవన్లో బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుంచే వామపక్ష రాజకీయాల్లో పాల్గొంటూ ఏఐఎస్ఎఫ్,, ఏ ఐ వై ఎఫ్ వ్యవసాయ కార్మిక సంఘం మరియు బీసీ హక్కుల సాధన సమితిలో రాష్ట్రస్థాయి బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల కాలంలోనే హనుమకొండలో జరిగిన సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల్లో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారని ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్న బాల మల్లేష్ హఠాత్తుగా మరణించడం కలచివేసిందని ఆయన అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సిపిఐ బలోపేతానికి విశేష కృషి చేశారని, చిన్న వయసు నుండి అనేక ఈతి బాధలు ఎదుర్కొని 40 సంవత్సరాల క్రితమే కులాంతర వివాహం చేసుకొని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపాడని సమ సమాజ స్థాపన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించి ప్రజల హృదయాల్లో



సుస్థిర స్థానం సంపాదించారు అన్నారు . కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, కే ఉప్పలయ్య గుండు వెంకటేశ్వర్లు పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు నంద్యాల రామిరెడ్డి ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంపాల మల్లయ్య దొంతగాని సత్యనారాయణ, ఎడెల్లి శ్రీకాంత్ గోపన బోయిన వెంకటేశ్వర్లు గోవిందు అరుణ రవి చెన్నకేశవులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా మట్టి పెల్లి సైదులు ఎన్నిక

. మోతె... డిసెంబర్ 3 ప్రభాతవార్త.

.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహా సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా రెండవసారి మోతె మ ఒడలం రాఘవపురం గ్రామానికి చెందిన మట్టి పెల్లి సైదులు ఎన్నికై నట్లు తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజ లు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు



నిర్వహిస్తారని అన్నారు. పార్టీని బలమైన విప్లవ పార్టీగా తీర్చిదిద్దటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్

తుర్కపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు. బైక్ ర్యాలీని ధర్మారం ,మాదా పురం, చిన్న లక్ష్మాపురం, మల్కాపురం, వాసాలమర్రి, తిరుమలపురం, వీరారెడ్డిపల్లి ,ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి గ్రామాల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కూరేళ్ల రమేష్, మండల అధ్యక్షుడు మోత్కుపల్లి రవి,జిల్లా వర్కింగ్



ప్రెసిడెంట్ సంఘీ స్వామి ,మేకల కుమార్, మోత్కుపల్లి బిక్షపతి , బోట్ల అనిల్ ,మేకల శ్రీకాంత్, వంగపల్లి చిరంజీవి, పంది మల్లేష్, కీసరి రాజు, పంది మహేష్, తదితరులు పాల్గొన్నారు

# రాజు కుటుంబానికి హార్థిక సాయం.

తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటి 12వార్డ్ పాతబస్తీకి చెందిన కూరెళ్ల రాజు చారి ఇటీవల రోడ్డు ప్రమాదం గురై మృతి చెందడం జరిగింది. అట్టి మృతుని కుటుంబానికి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సంకెపెల్లి సుధీర్ రెడ్డి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఇట్టి ఆర్థిక సహాయాన్ని సంకెపల్లి కొండల్ రెడ్డి, ఖ్లీ కలీం, అందజేశారు వారి వెంట పాతబస్తీ యూత్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సోమరాజు పాతబస్తీ యూత్ అసోసియేషన్



అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు శ్యామ్, కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి మహేందర్, సహాయ కార్యదర్శి శివ నాగరాజు, కార్యవర్గ సభ్యులు విజయ్, సోమరాజు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# యాదమ్మ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన సాయం

రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నాగారం మంత్రాల యాదమ్మ మరణించగా కుటుంబానికి మంగళవారం జెల్ల పరమేష్ యువసేన తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్ యువసేన సభ్యులు మొగులు గాని రాజు, కర్నాకర్, మచ్చేందర్, గణేష్, ప్రసాద్,భాస్కర్, కనకయ్య, మధు, మనోహర్, నాగరాజు, కమలాకర్, నగేష్, భాస్కర్, దేవి నర్సింలు, జెల్ల బాల నరసయ్య, గుర్రం రాములు తదితరులున్నారు.

# రాజపేటలో కురుమ సంఘ కమిటీ హాల్ నిర్మాణం కోసం బీర్లకు వినతి

రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త



రాజాపేట పట్టణ కేంద్రంలో కురుమ సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆయన హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు చెప్పి సంతోషం వ్యక్తం చేశారు. కురుమ సంఘం నాయకులు రేగు సిద్దులు, కాకర్ల కనకయ్య, కాకర్ల భరత్, దోమల అభయ్, కాకల మల్లయ్య, రేగు రాములు, రేగు సోమయ్య తదితరులున్నారు

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

మోతె.. డిసెంబర్ 3 ప్రభాతవార్త...



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో, బుర్కచర్ల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోపాల్ రావు, మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులైన రవికుమార్, రమణ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, మోతె హైస్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ ఇన్చార్జి ఆనంద్ కిషోర్, బురకచర్ల హెచ్ఎం డిబోరా, ఎం ఆర్ సి స్టాఫ్ కొండలు, నవీన్, సరిత తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు భోజన వసతి కల్పించిన లక్ష్మణ్

.. రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజాపేట లోని భవిత సెంటర్ లోని దివ్యాంగ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ భోజన ఏర్పాట్లు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. దివ్యాంగ విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఐఈఆర్టి సంధ్యారాణి భోజనదాత గౌటె లక్ష్మణ్ ను చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, రామ్ గళ్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, ఎర్ర గోకుల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులు మొగుళ్ళ రాజిరెడ్డి , పెంట రమేష్ లకు ఘన సన్మానం.

రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త.



న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ఆలేరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి , యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెంట రమేష్ న్యాయవాదులను మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి అని అన్నారు. న్యాయవాదులు బాధ్యత గల గొప్ప వృత్తిలో ఉన్న న్యాయవాదులు పక్షపాతం చూపించకుండా న్యాయం వైపు నిలబడాలని కోరుకుంటునని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్దులు, రిటైర్డ్ టీచర్ పాకాల క్రిష్టోఫర్, మన్నే రాములు ,రావి కొండల్ రెడ్డి, పాండవుల బసవయ్య, ఎర్రగుంట ప్రభాకర్ , ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సీసీ కెమెరాలు బహూకరించడం హర్షనీయం

తుర్కపల్లి ,డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలకు సీసీ కెమెరాలు బహూకరించడం హర్షనీయమని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన నాగయ్య పల్లి మల్లేష్, వెంకటేష్ సురేష్ ముగ్గురు అన్నదమ్ములు గ్రామంలోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలకు సీసీ కెమెరాలు అందజేశారు .ఈ సందర్భంగా నాగాయపల్లి మల్లేష్ మాట్లాడుతూ చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహకారాన్ని అందించడం సంతోషంగా ఉందని అన్నారు. చిన్నతనంలో ఇదే పాఠశాలలో చదివి హైదరాబాదులో స్థిరపడ్డట్టు తెలిపారు



# రైతులకు, వ్యాపారస్తులకు అందుబాటులో రాజపేటలో బ్యాంక్ :

రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త,

రాజపేట ప్రజలకు రైతులకు వ్యాపారస్తులకు అందుబాటులో ఉండేందుకు బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బ్యాంకు ని సద్వినియోగం చేసుకోవాలని, రుణ సదుపాయం బంగారం పై తాకట్టు విదేశీ విద్యకు రుణాలు ఏటీఎం అందుబాటులో ఉంటుందన్నారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం,పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, నాగిర్తి గోపి, నరసింహులు తదితరులు ఉన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆలేరు పట్టణ కేంద్రంలో పాల సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అర్బన్ దినోత్సవం లో భాగంగా మహిళలకు వివిధ బ్యాంకుల ద్వారా స్వయం సహాయక సంఘాలు విధివిక్రయాల రుణాల మంజూరు కోసం చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందజేయడం కోసం ఆలేరు నియోజకవర్గంకు 13 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి చెక్కులను అందజేశామని అన్నారు ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ముఖ్యంగా రైతులు యువకులు, మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫీడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆడెం సంజీవ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఎ ఏజాజ్, మండల కంగ్రాజ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ఓ బి సి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, మల్లెల శ్రీకాంత్, కర్రె అజయ్, జహంగీర్, బుగ్గ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చెయ్యాలి

ఆలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి కార్యదర్శి రమా బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల ఉపాధ్యక్షుడు మాస పేట రాజు మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన నాయకులు కటికే వెంకటేష్ కాంద్రాజు శ్రీనివాస్ అంకం రాజు తెరాల నరసింహులు అంకం శ్రీనివాస్ భాస్కర్ గౌడ్, వడ్డేపల్లి కిషన్ అమరేందర్ సందీప్ గాజరాజుల శంకర్ అభిలాష్ కిషోర్ శ్యామల శ్రీకాంత్ జి పరశురాములు భాను సారయ్య కృష్ణమూర్తి శివ మైపాల్ భాస్కర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# బోటనీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని మిట్స్ కాలేజి సమీపంలో నడుస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న బోటనీ జూనియర్ లెక్చరర్ పోస్టుకు తాత్కాలిక ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. ఎం.ఎస్సీ బోటనీతోపాటు బిఈడి కలిగిన అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 4వ తేదీ బుధవారం ఉదయం 11గం.ల నుండి సాయంత్రం 5గం.ల లోపు నిర్వహించే డెమోకు హా జరు కావాలని కోరారు. అభ్యర్థులకు డెమోలో సాధించిన మెరిట్ మార్కులను బట్టి తుది ఎంపిక ఉంటుందని ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకొని గెస్ట్ లెక్చరర్‌గా ఎంపిక కావాలని కోరారు.

# రాజపేట గురుకులంలోకి టిఆర్ఎస్ నాయకులు రాకుండా అడ్డగింత.

## గేటు ముందు బైఠాయించి నిరసన....

..... రేవంత్ రెడ్డి పాలనలో సంక్షోభంగా మారిన సంక్షేమ హాస్టల్లు......... రాజాపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల కళాశాలను బుధవారం సందర్శించేందుకు వెళ్లిన బిఆర్ఎస్, టిఆర్ఎస్వి బృందాన్ని లోపలికి రాకుండా గేట్లకు తాళం వేశారు. దీంతో గేటు ముందు బయట నుంచి నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపన్యాసాలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలనుసారం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని సంక్షేమ గురుకుల విద్యాలయాలను తనిఖీ చేసిన బీఆర్ఎస్ ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ , ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ తుం గబాలు పరిశీలించి అక్కడ ఉన్నటువంటి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని రికార్డు చేసుకొన్నారు..అక్కడి సమస్యలను, పరిస్థితులను విద్యార్థులను, తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని పాఠశాలల్లో లోపలికి పోకుండా తాళాలు వేయించడం సిగ్గుమాలిన చర్య అని, శాంతి యుతంగా



సామరస్యంగా గురుకుల పాఠశాలలకు వెళ్లి సమస్యలు తెలుసుకునే సందర్భంగా గురుకుల పాఠశాల గేట్లకు తాళాలు వేయడం దుర్మార్గమన్నారు. నిర్బంధించిన మాత్రాన పోరాటం ఆగదని, చేసే పాపాలను ప్రజలకు విప్పి చెపుతామన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా పాఠశాలల ప్రిన్సిపాల్ లు లోపల నుంచి బయటకు వచ్చి, గేటు బయటనే మమ్మల్ని నిలబెట్టి మాట్లాడమంటే రేవంత్ రెడ్డి భయపడుతున్నట్టేనన్నారు. రేవంత్ రెడ్డి మౌలిక వసతులు కల్పించక భయంతో గురుకుల పాఠశాల పై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు దుర్మార్గమన్నారు. విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 3



మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో ఇందిరా పాల్గొని మాట్లాడుతూ వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల బాధ్యతగా మెలగాలని,వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని కోరారు దివ్యాంగులను వారు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహిస్తూ,వారికి మేము ఉన్నామనే భరోసా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి మంజుల ,ఫిజికల్ డైరెక్టరు నాతి మల్లేశం సీఆర్పిలు సత్తిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

నాయకులునేరేడుచర్ల, డిసెంబర్ 3 ప్రభాతవార్త 8

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలు పేదలు మధ్యతరగతి విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని బీఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇంచార్జీ సిగ వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీసీగురుకుల పాఠశాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి న సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించే గురుకుల పాఠశాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎస్ సి, ఎస్ టి, బీసీ, గురుకుల వసతి గృహాల్లో చదువుకొనే విద్యార్థులకు కార్పొరేట్ విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించిన్నారు. నేడు విద్యార్థులకు పురుగుల అన్నం, నీళ్లచారు పెడుతున్నారని అవి తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం కోసం కృషి చేయాలని కోరారు. హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గురుకుల, వసతి గృహాలన సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మొదట వంటగదిలో విద్యార్థులకు సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి. తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వి రాష్ట్ర కమిటీ నాయకులు రామకృష్ణ, ఒడ్డుపల్లి సందీప్, నెమ్మాది శ్రీనివాస్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, కౌన్సిలర్ తాలూరి సాయి, నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్, నాయకులు అనంత శ్రీనివాస్ గౌడ్, పల్లె పంగునాగరాజు, యంజమూరి రాజేష్, బొడ్డుపల్లి సుందరయ్య, శ్రీను, ఇనపాల పిచ్చిరెడ్డి, పాక బత్తిన శేఖర్, హుస్సేన్, సైదిరెడ్డి, మర్రు శ్రీనివాసరావు,వినాయక రావు, జిలకర రామస్వామి,గురవయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు,

# భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 3



హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ ఆవరణలో ఉన్న భవిత కేంద్రం లో సమగ్ర శిక్షా అభియాన్ విద్యాశాఖ ,సూర్యాపేట వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవము" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సైదా నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నాయని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు, ఆపరేషన్స్ అలోవెన్సెస్ వంటివి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫీజియోథెరపి సేవలు కూడా అందిస్తున్నట్లు చెప్పారు భవిత కేంద్రం నిశిత సేవలను వినియోగించుకోవాలని కోరారు తదనంతరం శిలీ బీటీ సుహాసిని గారు మాట్లాడుతూ ఈ చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయుక్తమగును కాబట్టి ఈ కేంద్రాలను ఈ చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించుకొని చిన్నారుల అభివృద్ధిలో పాలుపంచు కోవాలన్నారు. ఫిజియోథెరపీ మీరా చిన్నారుల కోసమని కేక్ తెచ్చి చిన్నారులతో కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఫీజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా ,నిశిత లు పెండెం శ్రీనివాస్ ,గోవింద్ ,దిశిత లు సైదులు,లిదీతి అబ్దుల్ అలీం,మెసెంజర్ జయరాజు ,కేర్ గివ్ వాలంటీర్ నాగమణి, హుజుర్నగర్ మండలం దివ్యాంగ చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాసోజు శ్రీకాంతాచారి బలిదానంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు హుజూర్

నగర్ టౌన్, ప్రభాతవార్త,డిసెంబర్ 3

తెలంగాణ ప్రాంతంలో మలిదశ ఉద్యమంలో అమరుడు కాసోజు శ్రీకాంతచారి మరణంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ యూనియన్ నాయకులు అన్నారు. అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ సెంటర్లో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి 15 వ వర్ధంతిని హుజూర్నగర్ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కోసం శ్రీకాంతచారి తన ప్రాణాలను అగ్నికి ఆహుతి చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి చైతన్య దీపికగా మారాడన్నారు. తన ఆత్మాహుతితోనైనా ఈ ప్రాంతంలోని తెలంగాణ ఉద్యమ జ్వాలలు హస్తినకు (ఢిల్లీ) పాకి ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తుందని ఆశించా డన్నారు. నవంబర్ 29న శ్రీకాంతాచారి పెట్రోల్ మీద పోసుకొని ఆత్మాహుతికి పాల్పడి మృత్యువుతో పోరాడి 2009 డిసెంబర్ 3 న శ్రీకాంతా చారి హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో తుదిశ్వాస విడవడాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహా చారి, రాగి శ్రీనివాసచారి, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అధ్యక్షులు తాళ్లూరు హను మాచారి, కార్పెంటర్స్ యూని యన్ అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్ర చారి, పాలోజు వీరాచారి,చికాకుల శ్రీనివాస చారి , నెమ్మోజు నవీన్, లింగగిరి దుర్గా, నవీన్ చారి చింతోజు శివాచారి, శ్రావణ్, విక్రమ్,చల్లాల శ్రీనివాసచారి, శంకరాచారి, బ్రహ్మాచారి పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ మానవహారం




నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మంగళవారం అర్బన్ డే సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రధాన కూడలివరకు ర్యాలీ మానవహారం నిర్వహించారు, అనంతరం 22 సమ భావన సంఘ గ్రూపులకు వివిధ పథకాల క్రింద విడుదల అయిన 2.60 కోట్ల రూపాయలచెక్ లు పంపిణీ చేశారు పారిశుద్ధ్య సిబ్బంది ఇంజమూరి యల్లమ్మ నుబెస్ట్ శానిటేషన్ ఎంప్లాయి గా గుర్తించి సన్మానించారు రక్త పరీక్షలు చేసిన పారిశుద్ధ్య సిబ్బందికి మందులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కౌన్సిలర్లు కొణతం వెంకట రెడ్డి , రణపంగ నాగయ్య ,కొదమగుండ్ల సరిత , మేనేజర్ యాకూబ్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్ పిలు సమ భావన సంఘ గ్రూపుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల స్నేహభావంతో మెదగాలి.

నాగారం డిసెంబర్ 3 ప్రభాతవార్త



సమాజంలో ప్రతి ఒక్కరు దివ్యాంగుల పట్ల స్నేహభావంతో మెలగాలని ఎంపీడీవో మారయ్య అన్నారు. మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులపై చులకన భావాన్ని విడనాడాలని వారికి తోడుగా ఉంటూ ప్రేమతో వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్ కాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర చారి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం రాందాస్ నాయక్ ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి టీచర్స్ మీనా చంద్రశేఖర్ భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన విజయవంతం చేయాలి

### -కొండమడుగు రాజు

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్ లో ఈనెల 6న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, పోచంపల్లి మాజీ జెడ్పిటిసి కొంగరి భాస్కర్ విగ్రహ ప్రతిష్టాత్మక మహోత్సవ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నారని విగ్రహ ప్రతిష్టాత్మక కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాత్మక చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, కొమ్ము లక్ష్మణ్, కుక్క కుమార్, జూలూరు మాజీ సర్పంచ్ యాఖరి నర్సింగరావు, అరుణోదయ సంఘం అధ్యక్షులు మీసాల శ్రీను, ధనంజయ ,పాముకుంట్ల బసవయ్య, పెద్దల శీను, కరగల్ల కుమార్, కుక్క స్వామి, చెరుకు వెంకటేష్ ,ఎడ్ల లింగస్వామి, కొండమడుగు స్వామి, మల్లేశం, శ్రీకాంత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 3:



దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై అంతిరెడ్డి అన్నారు..మంగళవారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలను జిల్లా వికలాంగుల అధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్దులకు, వికలాంగులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు..అనంతరం ఎస్సై మాట్లాడుతూ దివ్యంగులు అవయవ లోపాన్ని మరచి స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు.. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రారెడ్డి, వృద్దులు, వికలాంగులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయితీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పరిశీలన

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని 14 గ్రామ పంచాయితీల్లో, 152 వార్డుల్లో రాబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు మంగళవారం అన్ని గ్రామాల్లో పాఠశాలల భవనాలను, గ్రామ పంచాయితీల భవనాలను, గతంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లా డుతూ రాబోయే గ్రామ పంచాయితీల ఎని న్నకల ఏర్పాట్ల గురించి, అన్ని గ్రామ పంచాయితీల్లో పోలింగ్ కేం ద్రాలు, వసతులు పరిశీలిస్తున్నానని తెలిపారు. ఈ కార్య క్రమాల్లో గ్రామ పంచాయితీల కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్ళపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, బాణోతు సునిత, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్‌కుమార్, గోరుగంటి దీప్తి, చకె ్కర రాజశేఖర్‌రెడ్డితోపాటు గ్రా మ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి రాష్ట్ర ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం కోశాధికారి భీమిడి మాధవరెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



రాష్ట్రంలో నెలకొన్న ఫోటోగ్రాఫర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర ఫోటగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సంక్షే మ సంఘం కోశాధికారి భీమిడి మాధవరెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అయిన హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నూతన కమిటీలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకున్న కుటుంబ భరోసా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యమై పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల అప్ప రెడ్డి ,జిల్లా అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి, కోశాధికారి తుని దశరథ, మండల అధ్యక్షులు దోర్నాల గణేష్ ,ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమవిష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి మచర్ల కృష్ణానంద, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, కార్యవర్గ సభ్యులు గోదాసుశేఖర్ సకినాలసిద్దేశ్వర, చెరుపల్లి గణేష్, సభ్యులు రచ్చ వెంకటేష్, చింతల రామకృష్ణ, దోర్నాల రత్నం, పి.బాలలింగం , తదితరులు ఉన్నారు.

## అంజిరెడ్డి మృతి బాధాకరం

హుజూర్ నగర్ రూరల్ ,డిసెంబర్ 03, ప్రభాతవార్త :

సారెడ్డి అంజిరెడ్డి మృతి బాధాకరమని మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ రౌతు వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డిలు అన్నారు. మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన సారెడ్డి అంజిరెడ్డి అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందాడు . విషయం తెలుసుకున్న వారు అంజిరెడ్డి మృతదేహాన్ని సంద ర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు . కుటుంబ సభ్యులను పరామర్శించారు . అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి అంజిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో నంది రెడ్డి సైదిరెడ్డి, సాముల బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా మందుల సామేలు విజయం సాధించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు..

తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త.



తుంగతుర్తి శాసన సభ్యులుగా మందుల సామేల్ విజయం సాధించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వార్షిక విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మి లాల్ నాయక్,తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ ల ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసన సభ్యుడిగా మందుల సామేల్ విజయం సాధించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలను చుర గొన్నరని వారు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీధి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తో పాటు గ్రామాలలో రోడ్లు విద్యుత్ పాఠశాల భవనాలు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అని అన్నారు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు అన్ని వర్గాలకు చేరువై ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు సిసి రోడ్డు డ్రైనేజీలు తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల తుంగతుర్తి లో స్కిల్ డెవలప్మెంట్ అడ్డగూడూరులో ఐటిఐ పారిశ్రామిక కేంద్రాన్ని మంజూరు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చాగంటి రాములు, కౌన్సిలర్ భాస్కర్ నాయక్ , మొగుళ్ళ జితేందర్, వంగాల ధానియల్, ఫతేపురం సుధాకర్, సేవాదళ్ అధ్యక్షులు యాదగిరి, వార్డ్ ఇన్చార్జిలు చింతకాయల సుధాకర్ , జంపాల బిక్షం,సేవాలాల్ అధ్యక్షులు రాములు నాయక్, బాబు , గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్ ,ప్రేమ్ ప్రసాద్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో హనుమా చాలీసా పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, ప్రసాదాచార్యులు, నరగిరినాధుని రంగభట ్టాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల పై అవగాహన.

త్రిపురారం. ప్రభాతవార్త :

ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగుల హక్కులు అవసరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో భాగమైన ని గుర్తించి వారిపట్ల జాలి చూపకుండా, వారిలో ఉన్న ప్రతిభ ను గుర్తించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అవకాశాలు కల్పించాలన్నారు. విద్యాశాఖ ప్రత్యేకంగా దివ్యాంగుల ప్రత్యేక అవసరాల కొరకు నిర్వహిస్తున్న భవిత కేంద్రాలు



వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి న అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ వనజ, జానీ పాషా, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



మున్సిపల్ కేంద్రంలోని పదో వార్డులో గత కొంతకాలంగా కొండ చిలువ సంచరిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తుందని అట్టి కొండచిలువను పట్టుకొని అటవీశాఖ అధికారులకు అప్పగి ంచాలని మున్సిపల్ చైర్మన్ చిట్టిపో లు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వంగూరి బాలకృష్ణ, చీరాల సుధీర్, చేరాల మహేందర్, చేరాల శ్రీకాంత్, పి ధనంజయ, డి శివ, చేరాల నికిల్ తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల లో బిఆర్ఎస్వి నాయకుల గురుకులాల పరిశీలన

మిర్యాలగూడ, డిసెంబర్ 3. ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆదేశానుసారంగా,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన చేపట్టిన గురుకులాల పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు సొంత భవనం లేక నాణ్యమైన భోజనం, కూరగాయలు, సరుకులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,విద్యార్థులు పడుకోవడానికి వసతి సరిగా లేక, కిచెన్ షెడ్స్,డైనింగ్ హాల్స్,బాత్రూం లో సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలనలో అన్ని గురుకులాల్లో కలిపి 48 మంది విద్యార్థులను బలిగొన్నదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 300 ఉన్న గురుకులాలను 1000 3గురుకులాలు చేసి విద్యార్థులకు మౌలిక వసతులు



కల్పిస్తూ సొంత భవనాలు నిర్మిస్తూ వాళ్లకు సన్నబియ్యంతో ఆహారాన్ని అందించినటువంటి ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే నన్నారు.అబద్ధపు హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలలో విద్యార్థుల సంక్షేమం పట్టించుకోవట్లేదు అన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలని,నాణ్యమైన భోజనాలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లలిత హతిరాం నాయక్,బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ప్రకాష్ నాయక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, సాయికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం.

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రముఖ సంఘ సేవకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయమని బారా స మాజీ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సాయిబాబా ఆశ్రమంలో నిర్వహించిన సమ్మాన్ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ మాలాధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

## పశువుల వ్యాపారస్తుల ధర్నా

మిర్యాలగూడ. డిసెంబర్ 3 ప్రభాతవార్త

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద అద్దంకి నార్కట్పల్లి హైవేపై మంగళవారం పశువుల వ్యాపారస్తుల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడారు. పశువులు తీసుకెళ్తున్న వెహికల్స్ ఆపి పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ధర్నా విషయమై సమాచారం అందుకున్న ఎస్సై పిల్లి లోకేష్ ధర్నా వద్దకు చేరుకున్నారు. నిబంధనల ప్రకారం వాహనాలలో పశువులను తీసుకెళ్తే ఎటువంటి కేసులు నమోదు చేయమని అన్నారు. అనంతరం ధర్నా విరమింప చేశారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ దానయ్య, కొమ్ముగోని సత్తయ్యలు గత కొంత కాలంగా అక్రమంగా మద్యంను బెల్టు షాపుల ద్వారా విక్రయిస్తున్నారు. గత అక్టోబర్, నవంబర్ నెలల్లో పలుసార్లు పోలీసులు దాడి చేసి ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేసి ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేశారు. కానీ అలవాటుగా అక్రమంగా సోమవారం రాత్రి మద్యం విక్రయిస్తుండగా మరోసారి పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

## మిస్సింగ్ కేసు నమోదు

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త

చౌటుప్పల్‌కు చెందిన పొట్టబత్తుల హాసిని(17) ఇంట్లో నుంచి ఈ నెల 2న వెళ్లి ఇప్పటి వరకు కన్పించడం లేదని ఆమె తల్లి పొట్టబత్తుల మాధవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమార్తె ముంబాయిలో డిగ్రీ 1వ సం.రం చదువుతుందని, గత నెల 27న చౌటుప్పల్‌కు వచ్చిందన్నారు. ఈ నెల 2న చౌటుప్పల్ కాంప్లెక్స్‌లోని తమ షాపుకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంట్లో తమ కుమార్తె లేదని పోలీసులకు చేసిన ఫిర్యాదులో తెలిపారు. తమకు చింతకింది మణిరామ్(18)పై అనుమానం ఉందని, ఈ మేరకు తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు సిఐ మన్మధకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలని ఆర్డిఓకు వినతి

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో జర్నలిస్టులకు ఉపయోగపడేలా ఉండే ది ప్రెస్ క్లబ్‌కు భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మంగళవారం ది.ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దోనూరి రాంరెడ్డి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం ఉండాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఉమ్మడి జిల్లాలో ఉన్న టోల్‌ప్లాజాల వద్ద జర్నలిస్టుల కార్లకు ఉచిత ప్రవేశాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ది ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పిసాటి నాగరాజురెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దోనూరి జగన్‌రెడ్డి, బొమ్మ మల్లేశం, ఎర్రసాని సతీష్‌కుమార్, ఊదరి శ్యామ్‌సుందర్, లింగా నాయక్, ఆరుట్ల శంకర్, పల్లపు కృష్ణ, ఊదరి స్వామినాథం, ఆరుట్ల లింగస్వామి, కొండమడుగు శ్రావణ్‌కుమార్, తానేశ్వర్, భగవత్, శ్రీను తదితరులున్నారు.



## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను వెంటనే మార్చాలి

### మాజీ ఎంపి బూర

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త



పారిశ్రామికవేత్తలకు తలొగ్గి ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ నిర్మాణం చేపడుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంత మంది పారిశ్రామికవేత్తలకు తలొగ్గి ఔటర్ నుంచి కేవలం 28 కిలో మీటర్ల వరకు పరిమితం చేసిందని, దాన్నే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దీంతో విలువైన వ్యవసాయ, హెచ్ఎండిఎ ప్లాట్లు కోల్పోయి ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ట్రిపుల్ఆర్ దక్షిణ భాగంలో మాదిరిగానే ఔటర్ నుంచి 40 కిలో మీటర్ల మేర విస్తరణ చేపట్టి భూ సేకరణ చేపట్టాలన్నారు. లేని పక్షంలో ఈ ప్రాంత రైతులతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. లేదా బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఈ ప్రాంత రైతులకు పరిహారం, లేదా భూమికి భూమి ఇవ్వాలన్నారు. చింతల దామోదర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కందగట్ల భిక్షపతి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, గుండెబోయిన వెంకటేశం, ఊడుగు వెంకటేశం, బత్తుల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి, ఢిల్లీ మాధవరెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, బాతరాజు వెంకటేశం, జాల వెంకటేశం, బుడ్డ సురేష్, బండ శేఖర్, కానుగు శేఖర్ తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్దాసు శ్రీను-వాని దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, వందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో వరి విత్తనాలను ఉంచినట్లు సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. సహకార సంఘంలో వివిధ రకాలకు చెందిన వరి వంగడాలకు చెందిన 3 కిలోలు, 10 కిలోలు, 25 కిలోల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా ఎరువులు సైతం ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు సహకార సంఘం పనివేళలల్లో సంప్రదించి పొందాలని ఆయన కోరారు.

## కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా మంగళవారం ఊడుగు సతీష్‌గౌడ్-లక్ష్మీల దంపతుల కుమారుడు శ్రీకాంత్‌గౌడ్, తరుణ్‌గౌడ్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉపాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.